నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 2 , జూన్ 2023 16 పేజీలు

## దశాబ్ది వేడుకలకు

# సర్వం సిద్ధం

ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నేడు ప్రారంభం కానున్నాయి. ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 21 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిపేందుకు సర్వం సిద్ధం చేశారు. గత 10 రోజులుగా జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు ఇదే పనిలో నిమగ్నమయ్యారు. ఒక వైపు మంత్రులు, ప్రజాప్రతినిధులు, మరో వైపు అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ తెలంగాణ ప్రగతిని చాటి చెప్పేలా సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దశాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు 2లో...

**విద్యుత్ దీపాల కాంతులలో కార్యాలయాలు జాతీయ పతాకావిష్కరణతో ఉత్సవాలు ప్రారంభం**



విద్యుత్ దీపాల కాంతులలో కార్యాలయ దృశ్యం

జిల్లా కేంద్రంలో ఏర్పాట్ల దృశ్యం

## సహకార సంఘాల ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**రాష్ట్ర పండుగలో రైతులను భాగస్వాములను చేయాలి**

**డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి**




16లో...




## గొల్ల కురుమలను వెంటాడుతున్న

# ప్రకృతి వైపరీత్యాలు



**ఘొల్లుమంటున్న జీవాల కాపర్లు**

**ప్రభుత్వ సహాయం కోసం తప్పని ఎదురుచూపులు**

గుండాల ప్రభాతవార్త: కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మూగజీవాలను ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతునే ఉన్నాయి. పాలకులు ఒక వైపు గొల్ల కురుమల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నా, ఆచరణలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం కనిపిస్తుంది. కులవృత్తిలో భాగంగా గొల్ల కురుమలు జీవాల వృత్తులను నమ్ముకొని జీవన పోరాటం సాగిస్తున్నారు. కరిసేటి పాములను, మండే ఎండలను తట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవాల కాపర్లు జీవాల పెంపకాన్ని కొనసాగిస్తున్నారు. ఇది ఇలా ఉంటే గతంలో ప్రమాదవశాత్తు ఏ ఒక్క జీవాల కాపరి చనిపోయినా ప్రభుత్వం నుంచి రూ.లక్ష ఆర్థిక సాయం అందించేది. అదే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత గొల్ల కురుమల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికార అలసత్వంతో 16లో...

# గొల్ల కురుమలను వేటాడుతున్న ప్రకృతి వైపరీత్యాలు





మొదటి పేజీ తరువాయి

పూర్తిస్థాయిలో జీవాల కాపర్లకు జీవాలు అందకపోవడం కాకుండా అటు ప్రమాదాలతో, ఇటు ప్రకృతి వైపరీత్యాలతో చనిపోతున్న మూగజీవాలకు కనీసం భీమా కంపెనీ నుంచి నయా పైసా పరిహారం అందించిన దాఖలాలు కనిపించడం లేదు. ఫలితంగా గొర్రెల కాపరులు నెత్తినోరు బాదుకుంటున్నారు. జీవాలను కంటికి రెప్పల కాపాడుకుంటున్న ఒకవైపు కుక్కల దాడి వేటాడుతుంటే, మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు కన్నెర చేస్తుడంతో కంటికి రెప్పలా కాపాడుకున్న జీవాల కళ్లదుటనే చనిపోయి అనేక జీవన కాపుల కుటుంబాలు రోడ్డున పడుతున్న సంఘటన ఈ ప్రాంతంలో కోకోల్లాలుగా ఉన్నాయి. ఇది ఇలా ఉండగటా ప్రభుత్వం కుల వృత్తుల చేయూతనివ్వడంతో భాగంగా గొల్ల కురుమలకు జీవాలను పంపిణీ చేస్తున్నప్పటికి పిడుగుపాటుతో విద్యుత్ షాక్, కుక్కల దాడి, రోడ్డు ప్రమాదంలో, అంటువ్యాధులతో చనిపోయే జీవాలకు ప్రభుత్వం నుంచి నయా పైసా పరిహారం అందిన దాఖరాలు లేవు. దీనికి తోడు కులవృత్తిని నమ్ముకొని జీవ పోరాటం సాగిస్తూ ప్రమాదవశాత్తు జీవాల కాపరి చనిపోయి రోడ్డున పడుతున్న బాధిత కుటుంబాలకు అక్కు చేర్చుకోడానికి ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించిన ప్రభుత్వ అధికారులు ఆశించిన స్థాయిలో సమగ్రమైన నివేదిక అందించంలో పూనర్తిగా వైఫల్యం చెందుతున్నారని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇటీవల గుండాల మండలం తుర్కలశాపురం గ్రామంలో ఉప్పుల సత్తయ్య అనే గొర్రేఎల కాపరికి చెందిన 17 మేకలు, ఉప్పుల లింగమల్లుకు చెందిన మరో 17 మేకలు పిడుగుపాటుకు చనిపోయి రోడ్డున పడ్డ బాధిత కుటుంబాలు జిల్లా ఉన్నతాధికారులకు విన్నపించుకున్నారు. ప్రమాదవశాత్తు పిడుగుపాటు ప్రమాదంలో ప్రాణాల నుండి జీవాల కాపర్లు బయటపడడంతో బాధిత కుటుంబాలు ఊపిరి పిల్చుకున్నాయి. దీనికి తోడు నిత్యం ఏదో ఒకచోట వీధి కుక్కలు గొర్రెల మందలపై దాడులు చేసి కోరికి చంపుతున్న సంఘటనలు ఉంటున్న సంబంధిత అధికారులు మాత్రంతమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఇటీవల చేతి వృత్తులకు చేయూతనివ్వడంలో భాగంగా జీవాల కాపరులకు గొర్రెలను పంపిణీ చేస్తున్నప్పటికీ బాధిత కుటుంబాలకు చెందిన వ్యక్తులు ప్రమాదవశాఉత్త చనిపోతే ప్రభుత్వం నుంచి పరిహారం అందించకపోవడమే కాకుండా ప్రభుత్వానికి కొంతమంది అధికారులు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఈ వృత్తిపై ఆధారపడ్డ అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇతర కుల వృత్తుల తరహాలో గొల్ల కురుమలకు ప్రభుత్వమే భీమా చెల్లించి ప్రమాదవశాత్తు చనిపోయే కాపర్లుకు రైతు బీమా తరహాలో పరిహారం అందించడంతోపాటు అంటువ్యాధుల, రోడ్డు ప్రమాదంలో, పిడుగుపాటుకు, గొర్రెల, మేకలకుఏ పరిహారం చెల్లించి పెంపకదారులు పోరాడి సాధించుకున్న హక్కులను, జీవోలను తక్షణమే ప్రస్తుత పాలకులు ఏమేరకు అమలు చేసి అక్కున చేర్చుకుంటారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైన ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇతర చేతివృత్తుల, కులవృత్తులకు ప్రమాదవశాత్తు చనిపోతే అందించే నష్టపరిహారం తరహాలో ఇవాల కాపరులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని, జిల్లా గొర్రెల, మేకల







పెంపకం దారుల సంఘం జిల్లా ప్రతినిధి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సర్వం సిద్ధం



మొదటి పేజీ తరువాయి

ఆయా జిల్లాల కలెక్టర్లు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఎప్పటికప్పుడు దశాబ్ది ఉత్సవాల నిర్వహణ చర్యలను సమీక్షిస్తున్నారు. నియోజకవర్గాల స్థాయిలో కూడా ఎమ్మెల్యేలు అధికారులతో సమావేశాలు నిర్వహించి నిర్వహణ ఏర్పాట్లను సమీక్ష చేశారు. నేడు ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణతో దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. హైద్రాబాద్‌లో బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రభుత్వ, గ్రామపంచాయితీ, కలెక్టర్ కార్యాలయాలు, మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు విద్యుత్ దీపాల కాంతులతో వెలుగులు విరాజిల్లుతున్నాయి. రాత్రి వేళల్లో చూస్తే కళ్లు మిరుమిట్లు గొల్పుతున్నాయి. ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు విద్యుత్ దీపాలతో కార్యాలయాలను అలంకరించారు. జాతీయ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అంతే కాకుండా గ్రామాల అభివృద్ధికి సంబంధించి నాడు నేడు పేరుతో గ్రామాల ప్రధాన కూడళ్లలో గ్రామపంచాయితీ కార్యాలయాల్లో ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి పనులు పేర్కొ ంటూ నాడు నేడు ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామపంచాయితీల సర్పంచ్‌లు, కార్యదర్శులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపారు. రైతు వేదికలను ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. జూన్ 4న సురక్షా దినోత్సవం నిర్వహించనున్నందున ఇప్పటి నుండే పోలీస్ శాఖ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పోలీస్ శాఖ సాధించిన విజయాలు, ప్రవేశపెట్టి అమలు చేసిన కార్యక్రమాలను ప్రజలకు తెలియపర్చనున్నారు. ఈ నెల 5వ తేదీన నిర్వహించే విద్యుత్ దినోత్సవం సందర్భంగా నాడు నేడు పేరుతో ప్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ రాక ముందు ఆ తరువాత విద్యుత్ సరఫరా ఎలా ఉంది తదితర విషయాలను నాడు నేడు ప్లెక్సీలో పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో సాధించిన విజయాలను బుక్‌లెట్ తయారు చేసి విద్యుత్ దినోత్సవం రోజున ప్రజలకు పంపిణీ చేయనున్నారు. అదే విధంగా తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే పేరుతో పల్లె ప్రగతి ప్లెక్సీలను కూడా తయారు చేసి గ్రామ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని గ్రామాలన్నీ ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా ప్రకటించబడిన ఒకే రాష్ట్రం తెలంగాణ అని నూతన పంచాయితీరాజ్ చట్టం అమలు, తండాలను ప్రత్యేక గ్రామప ంచాయితీలుగా ఏర్పాటు, నూతన గ్రామపంచాయితీల పక్కా భవనాల నిర్మాణానికి నిధులు విడుదల, ప్రతి గ్రామపంచాయితీకి కార్యదర్శి నియామకం, ప్రతి పంచాయితీ ట్రాక్టర్, ట్యాంకర్, ట్రాలీ ఏర్పాటు చేయడం నర్సరీ, పల్లె ప్రకృతి వనం, ఎవెన్యూ ప్లాంటేషన్, వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, హరితహారం కార్యక్రమం అమలు తదితర అంశాలతో కూడిన పల్లె ప్రగతి ప్లెక్సీలను గ్రామాల్లో ఏర్పాటు చేశారు. ఈ మేరకు అన్ని గ్రామాలకు మెటీరియల్‌ను పంపిణీ చేశారు. నాడు - నేడు అబివృద్ధి నివేదికను ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు తెలియజేయనున్నారు. ఏది ఏమైనప్పటికీ ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా 20 స్టాల్స్, 20 శకటాలు, స్టేజి ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత కారణంగా విద్యుత్, షామియానాలు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, వాటర్ ప్రేఊఫ్ జనరేటర్ అందుబాటులో ఉంచారు. అమవీరుల స్థూపం, స్టేజిని పూలమాలలతో అలంకరించారు. ఈ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ గురువారం పరిశీలించి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# ప్రాజెక్టు నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలే



గ్రామ సభలో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు

**చింతపల్లి ,1జూన్, ప్రభాతవార్త :** ఆర్ విద్యాసాగర్ రావు డిండి ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా చింతపల్లి మండలంలోని నసర్లపల్లి, మాల్లారెడ్డిపల్లి, చింతపల్లి మూడు గ్రామాలను కలుపుకుని సుమారు 0.90 టీఎంసి గల ప్రాజెక్టు నిర్మించేందుకు 1691ఎకరాల భూమి సేకరణకు 2017లో అప్పటి అధికారులు నోటిఫికేషన్ జారీ చేసి 735 ఎకరాలకు గాను మొదటి మొదటి దఫాలో ఎకరానికి 4లక్షల 15వేల రూపాయలు చెల్లించి ,6 నెలల తరువాత రెండో దఫాలో భూములకు డిమాండ్ రావడంతో ఒక్క ఎకరాకు 5లక్షల ,15వేల రూపాయలు చెల్లించారు. అప్పటితో ప్రభుత్వ ఖజానాలో నిధులు లేకపోవడంతో భూసేకరణకు అడ్డుకట్ట పడింది.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం మూడో విడతలో భాగంగా 438 ఎకరాల భూమిని సేకరించేందుకు నోటిపికేషన్ జారీ చేసింది.కాగా 6సంవత్సరాల తరువాత మరల భూములను సేకరించేందుకు గురువారం గ్రామ సభ ఏర్పాటు చేయడంతో రైతన్నలు అధికారులపై కన్నెర్ర చేశారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రాజెక్టు పనులు ప్రారంభించినా భూసమస్యలు వెంటాడుతున్నాయి. ఇప్పటి కే భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అధికారులపై రైతులు మండిపడ్డారు. గ్రామ సభలో రైతులకు ఒక ఎకరాకు 8.30 లక్షలు ప్రభుత్వం అందిస్తుందని అధికారులు తెలిపారు. రైతులు మాత్రం ఒక ఎకరాకు 60లక్షలు డిమాండ్ చేస్తూ, ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగం, 250గజాల ప్లాట్‌ను ఇవ్వాలని కోరారు.ఆత్మహత్యలు చేసుకోవడానికైనా సిద్దమేకాని మా డిమాండ్‌లు నెరవేర్చకుంటే భూములను ఇచ్చేదిలేదని కరాఖండిగా అధికారులకు తెలిపారు. రైతుల డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చకపోతే కోర్టును ఆశ్రయించి న్యాయం జరిగేలా పోరాడుతామని రైతులు తెలిపారు. భూములకు ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ ప్రకారం మూడింతలు డబ్బులు చెల్లించాలని వారు కోరారు.అడిగిన డిమాండ్‌లు నెరవేర్చకపోతే ప్రాజెక్టు పనులు జరగనీయం అని రైతులు తెగేసి చెప్పడంతో అధికారులు చేసేదిఏమీలేక వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ సతీష్‌కుమార్, ఏఈ హనుమాన్ , ఎమ్మార్వో విశాలాక్షి,డిటి ఆర్ఐ యాద్య, సూపరిండెంట్ జ్యోష్ణ, సీనియర్ అకౌంటెంట్ ఫరీద్, గ్రామ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## బడిబాటలో భాగస్వాములవుతాం

అనంతగిరి, జూన్ 1 ప్రభాతవార్త



బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు తాము కూడా భాగస్వాముల వుతామని సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు అన్నారు. గురు వారం మండల పరిధిలోని ఖానాపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులపై కూడా ఉందన్నారు. మన ఊరు మన బడి అనే దృక్పథంతో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలన్నారు. మన ఊరు మన బడి ద్వారా వచ్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బడి బాటలో ఉపాధ్యాయులకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు విజయరాణి, ఎస్ఎంసి చైర్మన్ ప్రసాద్, ఉపాధ్యాయులు ఖాసిం, స్వాతి విజయ, చంద్రకళ, రమణ, జయమ్మ, శివపార్వతి, రామేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి

అనంతగిరి, జూన్ 1 ప్రభాతవార్త



మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బండారు శేషయ్యకు చెందిన పాడి గేదె పంట పొలంలో ఉన్న కరెంట్ తీగలు తగిలి మృతి చెందింది. శేషయ్య మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం పంట పొలంలో విద్యుత్ తీగలు తెగిపడ్డాయని మేతకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గేదెకు వైర్లు తగిలి మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 70 వేల వరకు ఉంటుందని తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా గేదె మృతి చెందిందని సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత ్వం తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగ క్రమబద్ధీకరణతో జీవితాల్లో వెలుగు

అనంతగిరి, జూన్ 1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఫార్మాసిస్టు శైలజ పోస్టులు రెగ్యులర్ అయ్యాయి. ఈ సందర్భంగా గురు వారం వైద్య సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యగం క్రమబద్ధీకరిస్తూ సీఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, ఇది తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించిన సీఎం కెసిఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, త్రిపురవరం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, డాక్టర్ రాగమౌనిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

నడిగూడెం, జూన్ 1 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 5వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ముట్టడికి వ్యవసాయ కార్మికులు, ప్రజలు వేలాదిగా తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని బృందావనపురం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌లో నిధులు కుదిస్తున్నారని వారు విమర్శించారు. చట్ట రక్షణ కోసం జరిగే ఉద్యమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ క్షేత్ర స్థాయిలో అనేక లోపాలు ఉన్నాయని వారు విమర్శించారు. సౌకర్యాలు అమలు చేయడంలో అధికారులు చిత్తశుద్ధిగా లేరని విమర్శించారు. పనులు చేసి నెలలు గడుస్తున్నా వేతనాలు అందకపోవడం, సౌకర్యాలు కల్పించకపోవడం, అధికారుల నిర్లక్ష్యమేనన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి సంవత్సరానికి 200 రోజులు పని దినలు కల్పించాలని, రోజు వారీ వేతనం రూ. 600 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయంలో



యాంత్రీకరణ పెరగడం మూలంగా పనులు లేక కూలీలు వలసలు పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు జానయ్య, కాసాని కిషోర్, ఉపాధి హామీ కూలీలు అనంతుల మురళి, బెల్లంకొండ లింగస్వామి, మాణిక్యమ్మ, అంజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

అనంతగిరి, జూన్ 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు పిలుప ునిచ్చారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ఆదేశానుసారం ఉత్సవాలు అట్టహాసంగా నిర్వ హించాలని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా నిర్వహించాలన్నారు. కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి సాధించిందన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో అభివృద్ధి ఫలాలు ప్రజలకు వివరించాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల



పాటు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సహకారంతో దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో జగదీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణ పనులు ప్రారంభం

నడిగూడెం, జూన్ 1 ప్రభాతవార్త



స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటించారు. గురువారం భోజన శాల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆలయ అర్చకులు రాజశేఖర శర్మ ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్య క్రమంలో సాయి సేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండవ వెంకటేశ్వర రావు, అనంతుల కృష్ణయ్య, మహేష్, పసుపులేటి భిక్షం, శ్రీనివాస రావు, వందనపు కబ్బష్ణమూర్తి, దయాకర్, ఉపేందర్, రమణా రావు, బొల్లం శ్రీనివాస్, వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాలాజీ, సత్య నారాయణ, దాతలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

మునగాల, జూన్ 1 ప్రభాతవార్త



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన తంగెళ్ల పిచ్చయ్య కుమారుడు వివాహ మహోత్సవంలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ కోల ఉపేందర్, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, గట్టు ఉపేందర్, బిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, సోమపంగు గోపి, కోట వెంకటేశ్వర్లు, గట్టు వెంకటేశ్వర్లు, పాపయ్య, ఎల్లారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను దిగ్విజయం చేయాలి

నడిగూడెం, జూన్ 1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను దిగ్విజయం చేయాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 2వ తారీఖు నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ 22వ తేదీ వరకు ఏ రోజు ఏ కార్యక్రమం చేయాలో ప్రణాళికాబద్ధంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో జరిగేటటువంటి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

మునగాల, జూన్ 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3న మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించే రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తొగరు రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నందున మండలంలోని రైతులు, వివిధ హోదాల్లో ఉన్న రైతు సమన్వయ సమితి సభ్యులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, అన్ని సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉదయలక్ష్మి మృతి భాదాకరం

కోదాడ టౌన్, జూన్ 1 (ప్రభాతవార్త)



కోదాడ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ మాతృమూర్తి ఉదయలక్ష్మి మృతి భాదా కరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆమె పార్థీవదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, కోట మధు, యాతాకుల మధుబాబు, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, చల్లా ప్రకాష్, పందిరి సత్యనారాయణ, ప్రతాప్‌రెడ్డి, విద్యార్థి సంఘ నాయకుడు వంశీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

కోదాడ రూరల్, జూన్ 1 (ప్రభాతవార్త)



వచ్చే ఖరీఫ్ సీజన్ సందర్భంగా ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మెలుగూరి గోపయ్య రైతులను కోరారు. గురువారం మండలంలోని దోరకుంట, చిమిర్యాల, మంగలితండా, నల్లబండగూడెం, రెడ్లకుంట, కూచిపూడి తండా, గణపవరం, తొగర్రాయి గ్రామాల్లో స్వచ్ఛందంగా నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్య యాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో రోజు రోజుకు ఖర్చులు పెరుగుతున్నాయని, దీంతో రైతులు అప్పులపావడంతో పాటు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారన్నారు. రసాయన ఎరువులు, పురుగుల మందులు అధికంగా వాడడంతో అనేక రకాల వ్యాధులు సంభవిస్తున్నాయన్నారు. రైతులు ఈ ఖరీఫ్ సీజన్ నుండే ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. భూసార పరిరక్షణ ఏ విధంగా చేయాలో, పంటల్లో ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ సహజ సిద్ధంగా ఎలా ఉండాలో వివరించారు.

## కార్పోరేట్ వైద్యం పట్టణాల్లో ఏర్పాటు చేయడం అభినందనీయం

కోదాడ రూరల్, జూన్ 1 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీ తిరుమల హాస్పిటల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన యురాలజిస్టు సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కిడ్నీ జబ్బులతో పాటు అనేక వ్యాధులతో భాదపడుతున్న వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఎలాంటి ఆపరేషన్ ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నందుకు డాక్టర్ ప్రమీలా శ్రీపతిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఆకస్మికంగా వచ్చే జబ్బులతో అర్ధరాత్రి, అపరాత్రి సమయంలో హాస్పిటల్‌కు వస్తే కాదనకుండా వైద్యం అందిస్తూ వారి ప్రాణాలను కాపాడుతున్నందుకు గాను వారిని అభినందించారు. నిర్వాహకులు డాక్టర్ ప్రమీలా శ్రీపతిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా తలసేమియా డయాలసిస్, కిడ్నీ డయాలసిస్, ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. కిషోర్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, డాక్టర్ కె. సందీప్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను సమిష్టిగా నిర్వహించి విజయవంతం చేయాలి

### - జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య

నేరేడుచర్లటౌన్ జూన్ 1 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 2నుండి 22వ తేది వరకు నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా, సమన్వయంగా విజయవంతం చేయాలని జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య కోరారు. గురువారం స్థానిక మహిళ సమాఖ్య భవనంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపైనిర్వహించిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ఈనెల 22వ తేదీవరకు చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ ఆవిర్భావదినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.



ఈ సమావేశంలో తహసిల్దార్ వి.సరిత,ఎంపిడివో శంకరయ్య, ఎన్ఎస్‌పి డిఈ అమరేందర్‌రెడ్డి, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపివో విజయకుమారి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిలు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో దగ్ధమైన బట్టువానికుంట డంపింగ్‌యార్డు

### - గ్రామం మొత్తం పొగమయం

నేరేడుచర్లటౌన్ జూన్ 1 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని 8వ వార్డు బట్టువానికుంటలోని డంపింగ్‌యార్డు గురువారం అగ్ని ప్రమాదంలోదగ్ధమై ఈ ప్రాంతమంతా పొగమయంతో నిండి ఉండటంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. బట్టువానికుంటకుసమీపంలోని బండ మీద డంపింగ్‌యార్డులో చెత్త పోయడం ద్వారా డంపింగ్‌యార్డుకు నిప్పంటుకొని పరిసర ప్రాంతం మొత్తం పొగతో కమ్మి వేయడం వలన గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. 8వ వార్డు కౌన్సిలర్‌కొదమగుండ్ల సరిత దగ్ధమవుతున్న డంపింగ్ యార్డును పరిశీలించి అనంతరం మాట్లాడుతూ బండమీద డంపింగ్ చెత్త పోయవద్దని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ గ్రామానికి 50 మీటర్ల దూరంలో డంపింగ్‌యార్డు ఉండటంవలన యార్డుకు నిప్పంటుకొని దాని నుండి వచ్చే దుర్వాసన పొగ వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అధికారులు పరిశీలించి డంపింగ్‌యార్డు తొలగించాలని ఆమె కోరారు.

## దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన ప్రభుత్వ కార్యాలయాలు

### - విద్యుత్ దీపాల వెలుగులో కార్యాలయాలు

నేరేడుచర్లటౌన్ జూన్ 1 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 2నుండి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు అధికారులు, సిబ్బంది నేరేడుచర్లలోని ప్రభుత్వ కార్యాలయాలను ముస్తాబుచేశారు. స్థానిక మండల రెవిన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కార్యాలయాల ముందు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ముగ్గులు వేశారు. విద్యుత్ దీపాల అలంకరణతో కార్యాలయాలన్నీ వెలిగిపోతున్నాయి. ఈనెల 2న శుక్రవారం ఉదయం 8గంటలలోపు జెండా ఎగురవేయడానికి అన్నిప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయితీలు, ఆయా శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో మండల ప్రజలంతా పాల్గొనాలి

### - ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్

మేళ్ళచెరువు జూన్ 1 (ప్రభాతవార్త)



స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండలస్థాయి సమావేశంలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ కార్యక్రమాలలో మండల ప్రజలంతా పాల్గొనాలని, రాష్ట్ర అవతరణ ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలనికోరారు. 2వ తేది శుక్రవారం ఉదయం అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో, గ్రామపంచాయితీకార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని కోరారు. అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల ఉద్యోగులు 21 రోజులు జరిగే ఉత్సవాలలో ప్రత్యేక శ్రద్ధతో పాల్గొని ప్రజలందరినీపాల్గొనే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఏపివో వీరయ్య, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి ఉత్తమ్

నేరేడుచర్లటౌన్ జూన్ 1 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో కమలానగర్‌లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు లీలామానుష్‌రెడ్డి తండ్రి సంకలమద్ది వెంకటరెడ్డి ఇటీవల మృతిచెందగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. నేడు జరిగిన పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొని సంకలమద్ది వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాష్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, రణపంగ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగనాథ్, రవీందర్‌రెడ్డి, కృష్ణయ్య, తోట శ్రీను, నూకల వెంకటరెడ్డి, సురేష్‌రెడ్డి, పాండునాయక్, మచ్చ శ్రీను,సైదానాయక్, నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, తాళ్ల సీతారాంరెడ్డి, వెంకటరెడ్డి, సుఖేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో మహిళ మృతి

*కోదాడ రూరల్, జూన్ 1 (ప్రభాతవార్త*



మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో వడదెబ్బతో రెండు రోజుల నుండి బాధపడుతూ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొండ పుల్లమ్మ(41) గత రెండు రోజుల క్రితం జాతీయ ఉపాధి హామీ పథకానికి వెళ్లి తిరిగి వచ్చాక వడదెబ్బ తగిలిందని బాగా ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చామని తెపారు. వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి చికిత్స అందజేశారు. అయినా ఫలితం లేకపోవడంతో గురువారం మృతి చెందిందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# రాయపూడి ఉదయలక్ష్మి మృతికి నాయకుల సంతాపం

*కోదాడ టౌన్, జూన్ 1 (ప్రభాతవార్త*



బిఆర్ఎస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ తల్లి ఉదయలక్ష్మి అకాల మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ పార్థివదేహానికి బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు రాయపూడి చిన్ని, కిట్స్ కళాశాల అధినేత నీలా సత్యనారాయణ, అనంతగిరి, చిలుకూరు జడ్పీటీసీలు కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, పల్లా రాంరెడ్డి, బూర వెంకన్న, ఎలుగూరి మోహన్‌రావు, గుండు వెంకటయ్య, మండల సైదులు, సేకు శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఘనంగా వేముల వీరేశం జన్మదిన వేడుకలు

*నార్కట్‌పల్లి, జూన్ 1 (ప్రభాతవార్త*



నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఉద్దీపన ఫౌండేషన్ ఛైర్మన్ వేముల వరేశం జన్మదిన వేడకలను నార్కట్‌పల్లి మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం మండల కేంద్రంలో వందలాదిగా నాయకులు కార్యకర్తలు భారీ ద్విచక్రవాహన ర్యాలీని నిర్వహించి స్థానిక బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి వేములకు శుభాకాంక్షలు తెలిపారు.పదవులతో సంబంధం లేకుండా కరోనా సమయంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఉద్దీపన కార్యక్రమంలో ద్వారా ఎంతో మంది విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించిన ఘనత ఆయనకే దక్కిందని ప్రశంసించారు.భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించి మరిన్ని ప్రజారంజక సేవలను చేపట్టాలని కోరారు.బాణాసంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం భారీ ర్యాలీతో నకిరేకల్‌కు బయలుదేరారు.కార్యక్రమాలలో నాయకులు మట్టిపల్లి శ్రీనివాస్, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, సిద్దగోని స్వామి గౌడ్, బింగి కొండయ్య, మహేశ్, వేముల నర్సింహ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు వేముల

*నార్కట్‌పల్లి, జూన్ 1 (ప్రభాతవార్త*



నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆదుకుంటారు, ముఖ్యంగా చదువు పట్ల ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రోత్సహిస్తున్న మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు సేవలు చేస్తూ ఉండాలని మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ టీఆర్ఎస్ నాయకులు కోరుకున్నారు.గురువారం ఆయన జన్మదినం సందర్భంగా గ్రామంలో నాయకులు ర్యాలీలు నిర్వహించి జోహార్లు పలుకుతూ కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు గడ్డం పశుపతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ నూతన ఎసిపిగా మొగిలయ్య

*చౌటుప్పల్, జూన్ 1 (ప్రభాతవార్త*



చౌటుప్పల్ నూతన ఎసిపిగా మొగిలయ్య నియమితులయ్యారు. నల్లగొండ ఎస్‌బి విభాగంలో డిఎస్‌పిగా పనిచేస్తూ బదిలీపై చౌటుప్పల్‌కు వచ్చారు. చౌటుప్పల్ ఎసిపిగా పనిచేసిన ఉదయ్‌రెడ్డి బదిలీపై డిజిపి ఆఫీస్‌కు ఎటాచ్ చేశారు. కాగా నూతన ఎసిపి మొగిలయ్య మాట్లాడుతూ విధి నిర్వాహణలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ లా అండ్ ఆర్డర్ కోసం పాటుపడతామన్నారు. పోలీసులకు ప్రజలు సహరించాలని కోరారు.

# హనుమాన్‌నగర్‌లో ముగిసిన కంటి వెలుగు శిబిరం

*చౌటుప్పల్, జూన్ 1 (ప్రభాతవార్త*



కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని 18వ వార్డు కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా అన్నారు. గత వారం రోజుల పాటు హనుమాన్‌నగర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించి సుమారు 150 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసి గురువారం ముగింపు క్యాంపు సందర్భంగా వైద్య సేవలు అందించిన వైద్యులను, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా॥కాటం రాజు, జయంత్, సత్యనారాయణ, నాగరాజు, మానస, ఆశా వర్కర్లు చెన్నోజు స్వాతి, అనిత, మంగ, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు అనిల్‌రెడ్డి, లక్ష్మీ, కాసోజు లింగాచారి, గుర్రం వెంకటేశం, చింతల సాయిలు, దోగిపర్తి రవీందర్, కాసోజు గోవర్ధన్‌చారి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసోజు మధు, డి.రాజు, కిరణ్ తదితరులున్నారు.

# అనాథ శవానికి దహన సంస్కారం

*చిట్యాల, జూన్ 1 (ప్రభాతవార్త*



చిట్యాల పట్టణంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పట్టణం లోని 9వ వార్డులో గుర్తు తెలియని అనాథ మహిళ మృతి చెందిన విషయం కాలనీవాసుల ద్వారా తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య పరిశీలించి మున్సిపల్ సిబ్బంది సహకారంతో అనాథ శవానికి దహన సంస్కారాలు నిర్వహించారు. మహిళ మృతి చెందిన ప్రాంతాన్ని శానిటైజేషన్ చేయించారు.

# దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఎంపిపి

*బీబీనగర్, జూన్ 1 (ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 21 రోజులుగా జరిగే సంబరాలను విజయవంతం చేయాలని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన దశాబ్ది ఉత్సవాల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సిఎం కేసిఆర్ సారథ్యంలో దిక్సూచిగా నిలిచిన తెలంగాణ ఇప్పుడు సగర్వంగా దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. శుక్రవారం జెండా ఆవిష్కరణతో ఉత్సవాలు మొదలై అమరుల సంస్మరణతో ఉత్సవాలు ముగిచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొక్క జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, తహశీల్దార్ అశోక్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూన్ 1 (ప్రభాతవార్త*



మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు చిట్యాల పట్టణంలో గురువారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. చిట్యాల కనక దుర్గ అమ్మవారి ఆలయంలో కంచర్ల కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. మాజీ ఎంపిటిసి ఎద్దులపల్లి కృష్ణ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వీరేశం భారీ కటౌట్‌కు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల యువసేన అధ్యక్షులు రూపాని రామచంద్ర, సుంకర యాదగిరి, పాటి నర్సిరెడ్డి, కాటం వెంకటేశం, ఎద్దులపురి కృష్ణ, అల్లే శ్రీహరి, ఐలేష్, మైనంపాటి భాస్కర్‌రెడ్డి, అంతటి వెంకటేశం, కెనాల్ శ్రీను, నూనె శ్రీకాంత్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కొసనం అశోక్, సాగర్ల భిక్షం, నగంటి సైదులు, జనపాల ప్రవీణ్, జనగం నరసింహ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూన్ 1 (ప్రభాతవార్త*

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన శేపూరి రవీందర్ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, గ్రామీణ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, పల్లపు బుద్దుడు, కోళ్ల స్వామి, పల్లె వెంకన్నగౌడ్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్, చికిలంమెట్ల అశోక్, కుక్కల నాగరాజు, పీక వెంకన్న, నర్రా గోపాల్‌రెడ్డి, నర్రా మాధవి, మర్రి హరీష్‌రెడ్డి, చంద్రయ్య, గంజి తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి





*మఠంపల్లి జూన్ 1 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2వ తేదినుండి 22వ తేదివరకు 21 రోజులపాటు ఘనంగా నిర్వహించాలని ఎంపిపి ముడావత్ పార్వతి అన్నారు. గురువారం మండలకేం ద్రంలోని ఎంపిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 21రోజుల పాటు వివిధ కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఆ కార్యక్రమాలలో వివిధ శాఖల అధికారులుపాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయగౌడ్, ఎంపిడివో జానకిరాములు, జడ్పిటిసి జగన్నాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, ఎంపివో ఆంజనేయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన ప్రభుత్వ కార్యాలయాలు...**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు దశాబ్దిఉత్సవాలకు ముస్తాబయ్యాయి. మండలవ్యాప్తంగా గ్రామపంచాయితీ కార్యాలయాలను, ఎంపిడివో, తహసిల్దార్కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, మండల విద్యావనరుల కేంద్రం, పోలీస్స్టేషన్ కార్యాలయాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దశాబ్ది ఉత్సవాలను కన్నులపండువగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జూన్ 1 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురు వారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అను వంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మ నాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్అవగాహన ర్యాలి

## .....ప్రారంభించిన ఎమ్మెల్యే

*దేవరకొండ,1జూన్, ప్రభాతవార్త:*

సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్,గ్రీన్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థవారు చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ఎమ్మెల్యే ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి కేంద్రంలో హెచ్ఐవి పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో ఇది కూడా ఒకటని అన్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్ వారు చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని అన్నారు. ప్రతి గ్రామగ్రామాన హెచ్ఐవి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్టివి ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్గౌడ్, కోశాధికారి కృష్ణ కిశోర్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్,



బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్లు ముడవత్ జయప్రకాష్, తౌఫిక్ ఖాద్రి, ఇలియాస్, బాస్కర్రెడ్డి, ఎస్టివో ప్రసన్న, తాళ్ల సురేష్, రాక్ స్టార్ రమేష్, కరాటే మాస్టర్ శ్రీను, ఖాజా, శ్రీను, డ్యాన్స్ మాస్టర్ జగన్ , హోటల్ అసోసియేషన్ సభ్యులు జి.యాదయ్య, టి.శ్రీను, కొండల్, తిరుపతయ్య, గ్రీన్ క్రాస్ సొసైటీ సిబ్బంది సంజీవ్కుమార్, సిరిచందన, గౌరి, బలరామ్, రవి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, జూన్ 1 ప్రభాతవార్త*



మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శిరస్సు ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా గురువారం చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కాటం వెంకటేశం గ్రామంలోని ఎల్లయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు నూతి వెంకటేశం, తెల్సూరి సైదులు, ఎస్ఎంసి వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, గంట్ల పుల్లారెడ్డి, ఏర్పుల సైదులు, తోటకూరి బాలమల్లు, కాటం గణేష్, గుండెబోయిన నరసింహ, మహేష్, ఈరటి యాదయ్య, గోపాలస్వామి, శిరసు రామచంద్రం, దొడ్డి వెంకన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఓబిసిసెల్ నియోజకవర్గ చైర్మన్గా కోట శ్రీనివాస్రావు

*మిర్యాలగూడ రూరల్, జూన్ 1 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఓబిసిసెల్ చైర్మన్గా మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామానికి చెందిన కోట శ్రీనివాసరావును నియమిస్తూ ఓబిసిసెల్ జిల్లా చైర్మన్ జె.పరమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం సిఎల్పి మాజీ నేత కుందూరు జానారెడ్డి చేతుల మీదుగా శ్రీనివాస్రావు నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఓబిసిసెల్ అధ్యక్షులు శ్రీకాంత్గౌడ్, ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ఖర్గే, ఎఐసిసినేత రాహుల్గాంధీ, మాజీ సిఎల్పి నేత జానారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్నాయక్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, కిసాన్సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, ఎన్టియుసి నాయకులు చాంద్పాషా, లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలు విజ్ఞాన కేంద్రాలుగా

## బాసిల్లాలి : ఎమ్మెల్యే భాస్కర్రావు

*మిర్యాలగూడ క్రైం, జూన్ 1 ప్రభాతవార్త*

రైతు వేదికలు విజ్ఞాన కేంద్రాలుగా బాసిల్లాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలో ఐదు రైతు వేదికలను ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఒక్కో రైతు వేదిక నిర్మాణానికి ప్రభుత్వం రూ.22లక్షలు కేటాయించిందని, మొత్తం ఐదు రైతు వేదికల నిర్మాణానికి రూ.1 కోటి 10లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం మిర్యాలగూడ మండలంలోని అలగడపలో రైతువేదికను అగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎడిఎ పోరెడ్డి నాగమణి, ఎఓ స్టైపిగ్రాప్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నూకల హన్మంతరెడ్డి, గడగోజు ఏడుకొండల్ తదితరులు పాల్గొన్నారు.



# యువతి మృతి కేసులో విచారణ వేగవంతం చేయాలని..బాధితుల అందోళన

*మిర్యాలగూడ క్రైం, జూన్ 1 ప్రభాతవార్త*



గత ఈనెల 27న వైష్ణవి అపార్ట్మెంట్ భవనంపై నుండి శోభారాణి అనే యువతి మృతి కేసులో విచారణ వేగవంతం చేయాలని కోరుతూ గురువారం బాధిత కుటుంబ సభ్యులు అందోళన చేపట్టారు. మిర్యాలగూడ ఒన్టౌన్ పోలీస్స్టేషన్కి పెద్ద సంఖ్యలో వచ్చిన బంధుమిత్రులు న్యాయం చేయాలని కోరుతూ జడ్చర్ల-కోదాడ రహదారిపై గంటకు పైగా బైఠాయించి అందోళనలు చేశారు. విషయం తెలిసిన వెంటనే మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి అక్కడికి చేరుకొని శోభారాణి మృతిపై ముమ్మర విచారణ సాగుతుందని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో బాధితులు అందోళన విరమించారు. ధర్నాతో చేయడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడగా పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాఘవేందర్, ఎస్ఐలు సుధీర్కుమార్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్ రమేష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

*సూర్యాపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త*



టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంగా ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఆయన కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో సత్కరించారు.

## కంటి వెలుగు శిబిరాలు విజయవంతం : డాక్టర్ సుధీర్‌కుమార్

*మిర్యాలగూడ రూరల్, జూన్ 1 ప్రభాతవార్త*




మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలు విజయవంతమైనట్లు జిల్లా కంటి వెలుగు క్వాలిటీ కంట్రోల్ అధికారి డాక్టర్ జి.సుధీర్‌కుమార్ అన్నారు. గురువారం మిర్యాలగూడలో శిబిరాలను పరిశీలించిన అనంతర మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జనవరి 18న కంటి వెలుగు శిబిరాలు ప్రారంభించినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో 844 గ్రామపంచాయతీలు, 182 వార్డుల్లో 75 టీమ్‌లతో ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో నిరంతరాయంగా తమ సేవలు అందించిన 75 టీమ్‌ల వైద్యులు, అపోమెట్రిస్టులు, ఎఎన్‌ఎంలు, అశా కార్యకర్తలను అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అఫ్తాల్మిక్ అఫీసర్లు వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలు ఇండ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 1 ప్రభాతవార్త*



మండలంలోని బూరుగడ్డ, సీతారాం పురం గ్రామాలలో నిరు పేదలైన ఇండ్లు లేనివారు ఇంటి స్థలాలకై దరకాస్తుచేసుకోవాలని మండల తహసిల్దార్ వజ్రాల జయశ్రీ గురువారం ప్రకటనలో కోరారు. బూరుగడ్డ గ్రామ రెవిన్యూ సర్వేనెం.15,16, లింగగిరి రెవిన్యూ సర్వేనెం.24 నందు భూసేకరణ చేయబడిందని, వాటిని ప్లాట్లుగా మార్చి నిరుపేదలకు అందించ నున్నట్లు తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెంది స్థలం, ఇండ్లు లేనివారు, అద్దె ఇండ్లలో ఉన్నవారు ఆయా గ్రామాలలో ఆహార భద్రతాకార్డు, ఆధార్‌కార్డు, ఓటర్ గుర్తింపుకార్డు కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈనెల 3వ తేది సాయంత్రం 5గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోపు వచ్చిన దరఖాస్తులను పరిశీలించబడునని, తర్వాత అవకాశం ఉండదని తెలిపారు.

## నూతన టిఫిన్ అండ్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ప్రారంభం

*కొండమల్లేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త*



మండంలోని చింతకుండ్ల గ్రామంలో యేకుల అంబేద్కర్‌కు చెందిన నూతన టిఫిన్ అండ్ ఫాస్ట్ ఫుట్ సెంటర్‌ను పిఎసిఎస్ ఛైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పంది రుద్రమ్మ, ఉప సర్పంచ్ యేకుల నరేష్ గ్రామ ప్రజలత కలిసి ప్రారంభించారు. వేణుధర్‌రెడ్డి మాట్లాడుతూ యువత టైంవేస్ట్ చేసుకుంటూ కాలాన్ని గడిపేకంటే స్వయం ఉపాధి చేసుకుంటూ మరింత ఎదగాలని యువతకు ఇలాంటి వ్యక్తి ఆదర్శంగా ఉంటూ ఇప్పుడున్న ప్రభుత్వాలు నోటిఫికేషన్లు లేక యువత తప్పుదోవ పట్టకుండా ఇలాంటి సొంత బిజినెస్‌లు చేసుకొని గొప్ప స్థానానికి ఎదగాలని వేణుధర్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, యేకుల గౌతంరాజ్, మాజీ వార్డుసభ్యులు యేకుల ఆనంద్, శవ్వమాధర్, ఎదుళ్ల ఎల్లయ్య, గ్రామస్తులు వినోద్, నగేష్, చంద్రమౌళి, మాణిక్ ఎం.రమేష్, శివ, రమేష్‌గౌడ్, జోగయ్య, పాపయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో కూలిన వేపచెట్టు, విరిగిన విద్యుత్ స్థంబం

### - రాకపోకలకు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 1:*



హాలియా మున్సిపాలిటీ 11 వార్డులో ఈదురుగాలులకు గురువారం తెల్లవారుజామున వేపచెట్టు కూలి విద్యుత్ స్థంబంపై పడడంతో విద్యుత్ స్థంబం కూడా విరిగిపోయింది. దీంతో వార్డు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడి, ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వెంటనే స్పందించిన వార్డు కౌన్సిలర్, బీఅర్‌ఎస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి విద్యుత్, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి వేపచెట్టును, విద్యుత్ స్థంబాన్ని తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేసి విద్యుత్‌ను పునరుద్దరించారు.

## మన ప్రాణదాతలు ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

*కేతేపల్లి, జూన్1, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన షేక్ నజిమా కూతురు రిజ్వానా పుట్టినప్పటి నుండి కాళ్ళు, చేతులు పడిపోయి నడవలేనిస్థితిలో ఉండి తండ్రి గత 9 సంవత్సరాల క్రితం మరణించగా, తల్లి కూతురు ఎలాంటి అండ దండ లేకుండా ఉంటూ తినడానికి కూడా తిండి లేని పరిస్థితిలో ఉండగా, మనప్రాణ దాతలు ఫౌండేషన్ ద్వారా గురువారం రూ. 6వేలు అలాగే కొండ భాస్కర్ చేత రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కావున సహకరించిన ప్రతి ఒక్క గ్రూప్ సభ్యునికి అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవస్థాపకులు మేరగుమల్ల రాజ్, కొండ భాస్కర్, రమణయ్య, అనయ్యా తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

*పెద్దవూర, జూన్ 1 ప్రభాతవార్త:*

రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఏఓ సందీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర ్భంగా మాట్లాడుతూ పెద్దవూర, గర్నెకుంట, సంగారం, పిన్నవూర, వెల్మగూడెం రైతులు శనివారం నాడు పెద్దవూరలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శనివారం నాడు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించాలని వ్యవసాయశాఖ నిర ్ణయించింది. శనివారం నాడు ఉదయం 9గంటలకు పెద్దవూరలోని రైతు వేదికలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర ్వహించడం జరుగుతుంది. ట్రాక్టర్ల ర్యాలీ, రైతులను సన్మానించడం, రైతులకు జరుగుతున్న పథకాలను వివరించడం, రైతు ప్రగతి నివేదికను చదివి వినిపించడం జరుగుతుంది. రైతులతో సాముహిక భోజన కార్యక్రమం ఉంటుంది. పెద్దవూర క్లస్టర్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

*వేములపల్లి, జూన్ 1 ప్రభాతవార్త*



రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పననిచేస్తుందని శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో రూ.22లక్షల వ్యయంతో నిర్మించిన రైతువేదిక నూతన భవనాన్ని గురువారం స్థానిక ప్రజాప్రతనిధులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన సమావేశాలు, వ్యవసాయరంగంలో వచ్చిన నూతన పద్ధతులపై అవగాహన సదస్సులు నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని శశిధర్‌రెడ్డి, సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్ఫురధర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి, ఎడిఎ పోరెడ్డి నాగమణి, ఎవో మేకల రుషీంద్రమణి, ఉపసర్పంచ్ తరి సైదులు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మాలి శంకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కందుల నాగిరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు పేరాల కృపాకర్‌రావు, వెంకటేశ్వర్లు, పిండి సతీష్‌రెడ్డి, శీలం జగన్ తదితరులు పాల్గొన్నారు.



## కట్టంగూర్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా రాజు

*కట్టంగూర్, జూన్ 1 ప్రభాతవార్త*



కట్టంగూర్ పోలీస్‌స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న దాచేపల్లి విజయ్ కుమార్ సిసిఎస్‌కు బదిలీ కావడంతో జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు నల్లగొండ సిసిఎస్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న డి.రాజు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా నూతనంగా ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ రాజును పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా బదిలీకాబడ్డ ఎస్‌ఐ డి.విజయ్‌కుమార్ జనవరి 2022 నుంచి కట్టంగూర్‌లో పనిచేశారు.

# భారీ ఎత్తున నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం జన్మదిన వేడుకలు







***నకిరేకల్, జూన్ 1, ప్రభాతవార్త:***

నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా హైద్రాబాద్ నుండి భారీ కాన్వాయ్‌తో బయలుదేరి ముందుగా హైద్రాబాద్‌లోని బషీర్బాగ్‌లో గల శ్రీ కనకదుర్గ శ్రీ నాగలక్ష్మి మాత అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. మార్గ మధ్యలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నార్కట్‌పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన వేడుకకు హాజరై సుమారు 10వేల బైక్ ర్యాలీతో నకిరేకల్‌కు బయలుదేరి నకిరేకల్ పట్టణంలోని కనకదుర్గ గుడి సాయిబాబా గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అభిమానులు నడుమ భారీ ర్యాలీతో డప్పుచప్పుల్లతో కోలాటాలు, ఆటపాటలతో, అభిమానులు కేరింతలు నడుమ కోలాహాలంగా సాయిబాబా గుడి నుండి పన్నాలగూడెం వరకు భారీ ర్యాలీ నిర్వహించి జన్మదిన వేడుక సభకు చేరుకున్నారు. అభిమానులు నకిరేకల్ పట్టా మెయిన్ సెంటర్ నందు బారీ గజమాలను పెద్ద క్రేన్‌తో వేశారు. ఈ వేడుకకు శాసనమండలి డిప్యూటి చైర్మన్ నేతి విద్యాసాగర్ హాజరై మాజీ ఎమ్మెల్యేకి కేక్ కట్‌చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వేముల వీరేశానికి కేసిఆర్‌తో మాట్లాడే టిక్కెట్ ఇప్పించి గెలిపించి బాధ్యతను తీసుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహించిన గెలిపించేందుకు బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఉద్యమ నాయకునికే పట్టం కట్టాలని వేముల వీరేశానికి అండగా ఉంటామని నేతి విద్యాసాగర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పోటీ మనదే గెలుపు మనదే పోటీ చేసేది మీరు నేను కాదని కార్యకర్తలకు అండగా ఉంటానని కార్యకర్తల గెలుపుకోసం పనిచేయాలి. ఉద్యమ ద్రోహులను తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు.జెండా మనది పార్టీ మనది కేసిఆర్ కేటిఆర్ హరీష్‌రావు మన నాయకులు, మధ్యలో వచ్చిన వాళ్ళు మధ్యలో పోతారు. ఈ నియోజకవర్గ పరిధిలో 1400 మందిని నిలబడితే నాయకులు అడ్డుకోలేరు. మీరు చట్టబద్దంగా పని చేయండి. ఈ ప్రాంత అభివృద్ధి పనులు జరగాలంటే మనం రావాలి నాపుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని కార్యకర్తలు 4,5రోజులుగా కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఎన్నికలు ఎప్పుడొచ్చిన పోటీ చేసి గెలిచేది మనమే. నియోజకవర్గంలో మన గెలుపు తథ్యం ఎంత మంది ఎన్ని మాట్లాడిన కేసిఆర్ కేటిఆర్ మనబాస్ ఎంత మంది ఎన్ని మాట్లాడిన నకిరేకల్‌లో మన గెలుపు ఎవరు ఆపలేరు. ఒక్క కార్యకర్త మీద దెబ్బ పడ్డా మీ అందరినీ కోర్టుకు ఇడుస్తామన్నారు. 18 మంది మంత్రులను ఈనియోజకవర్గానికి తీసుకొచ్చామని అన్నారు. నియోజకవర్గంలోని పోలీసుల పనితీరుపై ఉన్నతాధికారులు ఒక్కసారి పరిశీలించాలని కోరారు. చరిత్రలో ఎన్నడూ కూడా నకిరేకల్ టౌన్‌లో ఎడెనిమిదినెలలో లోకల్ సిఐ లేని రోజులు లేవని అన్నారు. మీరు పెట్టె ఇబ్బందుల వల్లనే ఏ ఒక్క పోలీస్ అధికారి నకిరేకల్‌కు వచ్చే పరిస్థితి లేదన్నారు. నాలుగున్నర సంవత్సరాలు కష్టపడి నా వెనకాల నిలబడ్డ ప్రతి కార్యకర్తలు కాపాడుకుంటానన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలి మనం చేసే మంచి పనులు ప్రజలకు తీసుకుపోవాలి. అనవసరమైన విషయాల పట్ల మనం మాట్లాడాల్సిన అవసరం లేదు. టిక్కెట్టుతీసుకోకుండా ఇండిపెండెంట్‌గా పోటీ చెద్దామా అని ఎమ్మెల్యే చిరుమర్తికి మాజీ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య, హైకోర్టు అడ్వకేట్ చలకాని వెంకన్న, అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరైనారు. ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సుమారు 30వేల మందికి భోజన ఏర్పాట్లు చేశారు.

## గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం: జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

***ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:***



గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అధనపు కలెక్టర్ బాస్కర్‌రావు, అధనపు ఎస్‌పి కెఆర్‌కె ప్రసాద్‌రావుతో కలిసి పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 11న రోజు జరిగే పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 51 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు 16095 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని విద్యుత్, త్రాగునీరు, తదితర సౌకర్యాలు ఉండేలా సరి చూసుకోవాలని సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు.



## బొడ్రాయి మహోత్సవంలో పాల్గొన్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్

***గుర్రంపోడ్, జూన్ 01, ప్రభాతవార్త:***



గుర్రంపోడ్ మండలం తానేదార్‌పల్లి (జూగూడెం) గ్రామంలో బొడ్రాయి పండుగ మహోత్సవం సందర్భంగా గ్రామస్తులు ఆహ్వానం మేరకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచి కంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్‌కుమార్, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి సర్పంచ్‌లు నాగరాజు నాయక్, చాడ చక్రవర్తి,జక్కలభాస్కర్,కామల్ల నరసింహ, పద్మ వెంకటేశ్వర్లు, బద్రి యాదయ్య, బొమ్ము బాలయ్య, మండలి రాములు, మద్రి సైదులు, సల్వాజీ నగేష్, చంద్రమౌళి, బాల్‌రెడ్డి, దుసురు నాయక్, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, కేసాని వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి శేఖర్‌రెడ్డి, మండలసీనియర్ నాయకులు ధైద శ్రీనివాస్‌రెడ్డి, మేకల వెంకట్‌రెడ్డి, భాషపాక యాదయ్య, తరి వెంకటయ్య, కంచర్ల ఇంద్రారెడ్డి, బొలుసాని హరికృష్ణ,మురళిసేటు, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు బొంగరాల శ్రీను, మండల బిఆర్‌ఎస్‌వి అధ్యక్షులు ఏలుకొండ నగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షలు మర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, టివైఎస్ ఆర్గనైజర్ వెలుగు శంకర్, శివర్ల శ్రీను, మేకల అమరేందర్, ఆవుల కుమార్, ఒడిత్య తానేష్, కమల్ల రాములు, సైదిరెడ్డి, మేడి లింగయ్య, రేపాక సైదులు తదితరుల పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహిద్దాం: ఎమ్మెల్యే భగత్

***హాలియా, ప్రభాతవార్త. జూన్ 1:***

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నాగార్జునసాగర్ నియోజకవర్గంలో వైభవంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులతో నియోజకవర్గ సన్నాక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో అభివృద్ది జాతర కొసాగుతుందని, అ అభివృద్దిలో బాగస్వామ్యం అయి ఫలాలు అందుకున్న వారు ఉత్సవాలలో పాల్గొంటారని అన్నారు. ఏడు దశాబ్దాల కల సకాలరమైన వేల యావత్ తెలంగాణ సమాజం సంబురంగా రాష్ట్ర అవతరణ సంబురాలు జరుపుకునేందుకు సన్నద్దమవుతున్నారన్నారు.



కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీలు బొల్లం జయమ్మ, మంచికంటి వెంకటేశ్వర్లు, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, పాక్స్ చైర్మన్ జయరాం నాయక్, స్పెషల్ అఫీసర్ పీడీ రాజ్‌కుమార్, కూరా కుల వెంకటేశ్వర్లు, గజ్జెల చెన్నారెడ్డి, తాటి సత్యపాల్, బహునూతల నరేందర్, జటావత్ రవి నాయక్, పగిళ్ల సైదులు, చెరుపల్లి ముత్యాలు, నల్లగొండ సుధాకర్, మందా రఘువీర్, గజ్జెల లింగారెడ్డి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, కర్ణ బ్రహ్మారెడిడ, బొల్లం రవి, దూళిపాల రామచంద్రయ్య, కామెర్ల జానయ్య, జాల పాపయ్య, సైదులు, వ్యవయ, విద్యుత్, రెవిన్యూ, ఎడ్యుకేషన్, ఎంపీడీవోలు, అధికారులు, బీఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అరెస్ట్ చేసిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

**-జైల్లోకి అనుమతించక పోవడాన్ని నిరసిస్తూ బైఠాయించినహనుమంతరావు**
**-రైతులను విడుదల చేసి అక్రమ కేసులను ఎత్తివేయాలి**
**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు**





భువనగిరి ప్రభాతవార్త: న్యాయమైన డిమాండ్ల కోసం దీక్ష చేస్తున్న రైతులను అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ప్రజాగ్రహానికి గురికా తప్పదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు వి.హనుమంతరావు హెచ్చరించారు. త్రిబుల్ ఆర్ భూ బాధిత రైతులను అరెస్ట్ చేసి జైలు పాలు చేసిన విషయం టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోతనకు ప్రమోద్‌కుమార్ ద్వారా తెలుసుకున్న హనుమంతరావు గురువారం భువనగిరి జైల్ వద్దకు చేరుకున్నారు. జైల్లో ఉన్న రైతులను పరామర్శించడానికి అనుమతి ఇవ్వాలని అధికారులను కూడా అందుకు నిరాకరించడంతో జైలు గేటు ముందే హనుమంతరావు, ప్రమోద్ కుమార్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. జైలు సూపరింటెంట్‌పై అధికారులకు సమాచారం అందించి అనుమతిచ్చారు. హనుమంతరావు జైల్‌లోకి వెళ్లి రైతులను పరామర్శించి సంఘటన పూర్వాపరాలను తెలుసుకున్నారు. అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలైన్మెంట్ మార్చే అంతవరకు ఉద్యమాలు చేయాలని, కాంగ్రెస్ మద్దతు ఉంటుందన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భూములు కోల్పోతున్న సన్న చిన్న కార్ రైతులను దళిత బడుగు బలహీన వర్గాలను అరెస్ట్ చేసి నాన్బెలబుల్ కేసులతో జైలుకు పంపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో కెసిఆర్‌ను ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మోటకొండూరు మండలం నుంచి యాదగిరిగుట్ట మీదుగా వెళ్లాల్సి ఉండగా ఆ అలైన్మెంట్‌ను రాగిరి మీదుగా బోనగిరి మండలంలోని ఐదు గ్రామాల వైపు తీసుకురావడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై చేసిన అలైన్మెంట్ అని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాస్తున్న తెలంగాణ సర్కార్‌కు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిల సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా మార్చాలని ఆరోపించారు. చిన్న సన్నకారు రైతులు 450 ఎకరాలు కోల్పోవడం ఒక రాయగిరి గ్రామంలోని నాలుగు పర్యాయాలుగా ప్రభుత్వం భూమి గుంజుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయంపై మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి విన్నవించుకుందామని వెళ్లిన రైతులను అరెస్ట్ చేసి అక్రమ కేసులు బనాయించి జైపాల్ చేయడం శోచనీయమన్నారు. జైలు పాలైన రైతులను విడుదల చేయించి కేసులు ఎత్తివేయించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిదేనని లేనట్లయితే రైతు సంఘాలన్నింటిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గీసుకుంట సత్యనారాయణ, నాయకులు పిట్టల బాలరాజు, చల్ల గురుకుల రఘుబాబు, నిసంగి విద్యాసాగర్, చిక్కుల వెంకటేష్, ఎడమ పవన్, ఎండి మజార్, సల్లావుద్దీన్, దాసరి మధు, కొండల్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



తుర్కపల్లి ప్రభాతవార్త: మండలంలోని గంధమల్ల గ్రామపరిధిలోని ఇందిరానగర్‌కు చెందిన మర్కుకు నరసయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో 50 కిలోల బియ్యాన్ని గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రాల ప్రశాంత్, మాజీ అధ్యక్షుడు చిగోటి కిషన్, కార్యదర్శి మోరవర్ధేశం, శీను, ధనుంజయ, యాదగిరి, అశోక్, నవీన్, రాములు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఈటెల రాజేందర్



తుర్కపల్లి ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన సీనియర్ గ్రామీణ వైద్యుడు ఆకుల దేవయ్య కుమారుడు ఆకుల నరహరి వివాహానికి బీజేపీ జాతీయ నాయకులు, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్, బీజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ ఫస్ట్ డాన్ సాధించిన కరాటే విద్యార్థులు



మోత్కూరు, ప్రభాతవార్త : స్టాండర్ట్ ఫిటూరియో ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో కరాటే బెల్ట్ గ్రేడింట్ టెస్టులను కరాటే గ్రాంట్ మాస్టర్ పి.బాలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జీ.లక్ష్మీనరసింహారెడ్డి పాల్గొని తదనంతరం వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన మంచి శారీరక దారుఢ్యం క్రమశిక్షణ ఆత్మస్థైర్యం పెరుగుతుందని, అలాగే ఇలాంటి సర్టిఫికేట్లు స్పోర్ట్స్ కోటాలో ఉపయోగించుకున్న ఉన్నత చదువులో ఉద్యోగాలలో చేరవచ్చునని, అలాగే అమ్మాయిలు కరాటే లాంటి విద్యలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. అలాగే బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. బెల్టులు సాధించిన విద్యార్థులలో యు.మచ్చగిరి, బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్, ఏ.ధనుష్య, బ్లాక్ బెల్ట్ డాన్ సాధించారు. అలాగే ఏ.రిషిక్ బ్రౌన్ బెల్ట్, ఎస్.చరణ్ పరుపుల్ బెల్ట్, ఎస్.చైతన్ పరుపుల్, కే.వినయ్, బీ.రేణు, బీ.శ్రీమాన్, బీ.నీరజ్‌లు ఆరెంజ్ బెల్టులు సాధించారు. అలాగే ఎం.సిరివెన్నెల ఎం.సాయికుమార్, జీ.దుర్గాప్రసాద్, వి.అస్మిత, పి.సిద్ధార్థలు ఎల్లో బెల్టులు సాధించారు. బెల్టులు సాధించిన విద్యార్థులను గ్రాండ్ మాస్టర్ బాలరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాటే మాస్టర్ అన్నెపు వెంకట్, సీనియర్ విద్యార్థులు బీ.సంతు, సీహెచ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దత్తత గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



తుర్కపల్లి ప్రభాతవార్త: ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులను గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. అనంతరం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు మూడవ తేదీన రైతు దినోత్సవ కార్యక్రమాలను రైతు వేదిక నందు నిర్వహిస్తున్నట్లు ఆ రైతు వేదికను పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపిఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో స్వాతి నక్షత్ర వేడుకలు

## యాదాద్రిలో స్వాతి నక్షత్ర వేడుకలు



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి ఆయలంలో గురువారం స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్ర పురస్కరించుకుని భక్తులు వేకువ జామునే స్వామివారి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వాతి నక్షత్రం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కవచమూర్తుల అష్టోత్తర శతకటాభిషేకం పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయంలో 108 కళశాలకు పూజలు జరిపించారు. పంచసూక్తపటనంతో హోమం నిర్వహించి ఉత్సవ మూర్తులను ప్రతిష్ట అలంకారమూర్తులను అభిషేకించారు. తులసీదళాలతో సహస్రనామార్చన జరిపించారు. స్వామివారి ఆలయానికి అనుబంధ ఆలయమైన పాత గుట్ట ఆలయంలో స్వాతి నక్షత్రం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ఎంపీ సోయం ధిక్కరించడం తగదు

**- ఎంపీ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలి**

**-సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




మతమార్పిడులకు పాల్పడే వారి గుండెల్లో బుల్లెట్లు దింపుతానంటూ ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు చేసిన వ్యాఖ్యలను సీపీఎం పార్టీ నాయకులు ఖండించారు. ఈసందర్భంగా గురువారం ఏర్పాటు వేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడారు. రాజ్యాంగాన్ని గౌరవించే వారందరూ సోయం బాపురావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలన్నారు. రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటానని ప్రమాణం చేసి ఎంపీగా గెలిచిన సోయం బాపురావు రాజ్యాంగాన్ని దిక్కరిస్తూ చట్టాన్ని తన చేతిలోకి తీసుకుంటానని, వ్యక్తులను కాల్చి చంపుతానని బహిరంగంగా ప్రకటించడం రాజ్యాంగ ధిక్కరణే అవుతుందని ఆయన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేశారు. బలవంతపు మతమార్పిడులను అందరూ వ్యతిరేకిస్తారు. అయితే చట్ట వ్యతిరేకంగా ఎక్కడైనా బలవంతపు మతమార్పిడి జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేసే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరాల్సిన ఎంపీ చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటాననడం సంఘ విద్రోహశక్తులు ప్రోత్సహించడమే అవుతుందన్నారు. ఈసమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొళ్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె విరమణ పత్రం అందజేత

నేరడిగొండ,(ప్రభాతవార్త:



తమ సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీఓఏలు చేపట్టిన సమ్మెను గురువారం విరమించారు. ఈసందర్భంగా మండల ఐకేపీ ఏపీఎం రాథోడ్ ఉత్తమ్‌కు సమ్మె విరమణ పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. వారి డిమాండ్‌లను మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితేగురువారం వీఓఏలు వారి యొక్క వృత్తిలోకి తిరిగి వెళ్లారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు భూపతిరాజు, కార్యదర్శి అగ్గిమల్ల లాస్మన్న, కోశాధికారి భాగలక్ష్మి, ఉపాధ్యక్షులు పేరుమండ్ల గంగాధర్, సహాయ కార్యదర్శి రజిత పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ సభ్యులకు సన్మానం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నూతన సభ్యులుగా ఎన్నికైన అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, ఉపాధ్యక్షుడు పవార్ శివాజీ, ప్రధాన కార్యదర్శి వాఘ్మారే కాంరాజ్, కోశాధికారి కాంబ్లే సునీల్, సంయుక్త కార్యదర్శి వాఘ్మారే సూర్యకాంత్‌లను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం శాలువాతో సత్కరించారు. అనంతరం మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ముఖాడే ఉత్తం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమానే వెంకటరావు, సీనియర్ నాయకులు ఎండీ జహీర్, సోన్ కాంబ్లే జితేందర్, మాజీ ఎంపీటీసీ భవలే సత్యానంద్, బీఎస్సీ నాయకులు శివాజీ వావల్కర్, జడ్పీఎస్ఎస్ పాఠశాల చైర్మన్ కాంబ్లే బాపురావు, వార్డు మెంబర్ తికాటే నాగరాజ్,



భగవాన్ గాయక్వాడ్, సవైసోన్ కాంబ్లే భారత్, సర్వోదయ బాలాజీ, కైలాస్ దవలే పాల్గొన్నారు.

# హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

జైనథ్, ప్రభాతవార్త:



సమాజంలోని ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జైనథ్ మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి డాక్టర్ అనిత అన్నారు. గురువారం మండల కేంద్రమైన జైనథ్ పీహెచ్‌సీ నుంచి జైనథ్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్లకార్డులను, కరపత్రాలను పంచుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వేణుగోపాలస్వామి, గ్రామ సర్పంచ్ డి.దేవన్న, ఎంపీటీసీ, కె.సుదర్శన్‌లతో పాటు ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు తనవంతు సహాయం అందించిన సాకటి దశరథ్

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు ప్రధాన ద్వారం (గేట్) ఏర్పాటు కోసం తన వంతు ఆర్థిక సహాయాన్ని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు మందిరాలు పిల్లలకు మంచి విద్యను అందించడమే కాకుండా దేశ భక్తి గురించి పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పుతున్నాయని, వారికి కావాల్సిన నైపుణ్యాన్ని అందిస్తున్నాయన్నారు. గతంలో ఈ పాఠశాల



కమిటీ సభ్యులు తనను ఆహ్వానించి పాఠశాల కోసం తన వంతు సహాయాన్ని అందించాలని కోరవడంతో తప్పకుండా తన వంతు సహాయాన్ని అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం గురువారం రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు మీన, కమిటీ అధ్యక్షుడు పాల రాజేశ్వర్, సహ కార్యదర్శి సాబ్లే సంతోష్‌సింగ్, కమిటీ సభ్యులు రాజశేఖర్, బీజేపీ నాయకులు కొల్లూరి చంద్రశేఖర్, తొడసం శంకర్, ప్రశాంత్, వెంకటేష్, లక్ష్మణ్, నవీన్, శ్రీను, ప్రవీణ్, శేఖర్, రాఘవులు, రాము, రమణ పాల్గొన్నారు.

# మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం ప్రారంభం

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో సమర్థవంతంగా తొమ్మిది ఏండ్ల పాలన పూర్తి అయ్యిందని, ఈసందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ ప్రారంభించారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా



సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిపరుల కబంధహస్తాల నుంచి దేశాన్ని విడిపించి తొమ్మిది ఏండ్ల సమర్ధ పాలన పూర్తయిన సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. భారతదేశం నేడు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగడానికి నరేంద్ర మోడీ పాలనే కారణమన్నారు. ఈసందర్భంగా బీజేపీ పార్టీ ప్రజల కోసం చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు.

# మేర కుల సంఘ భవనానికి భూమి పూజ

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణ మేరకుల సంఘ భవానికి తమ్మచెరువుకట్ట వీధిలో గురవారం మేరకుల సంఘం నాయకులు భూమి పూజ నిర్వహిం చారు. వేదపండితుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యవచనం, నవగ్రహాలపూజ, భూమిపూజ కార్యక్రమాన్ని వేదోక్తంగా నిర్వహించారు. పెండ్యాల తిరుమలయ్య మల్లీశ్వరి, గూడూరి రాజేందర్ సూరమ్మ, రాపర్తి సంతోష్ లక్ష్మి, మంతెన శంకరయ్య తార, మాడిశెట్టి సంతోష్ విజయలక్ష్మి దంపతులు పూజాకార్యక్రమంలో పాల్గొని భూమి పూజ నిర్వహించారు. మేర కులస్తుల ఐక్యత కోసం ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం కోసం మేరుకల ఆత్మగౌరవం కోసం ఈ నిర్మాణాన్ని చేపట్టుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వికె రవితో పాటు మేర కులస్థులు పాల్గొన్నారు.

# శబరిమాత ఆలయ విగ్రహ ప్రతిష్టాపనలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి

నేరడిగొండ,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ శబరిమాత ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం ఆశ్రమానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఆశ్రమ కమిటీ వాళ్లు స్వాముల చేత సాకటి దశరథ్‌ను సన్మానించారు. స్వాములకు పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు సాబ్లే సంతోష్‌సింగ్, సోలంకి ప్రశాంత్, బంటు ప్రవీణ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్, బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకటేష్, బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడు బాక్రే లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంధం నవీన్, బీజేపీ సీనియర్ నాయకుడు తీగల నవీన్, బీజేపీ దళిత మోర్చ మండల అధ్యక్షుడు ధర్మపురి రాఘవులు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాథోడ్ రాజశేఖర్, బీజేపీ శక్తి కేంద్ర ఇన్‌చార్జి శ్రీరామోజీ నవీన్‌చారి, ఓబీసీ మండల కార్యదర్శి బాక్రే శేఖర్, రాము, భీంరావ్, బీజేపీ నాయకులు పెరుమాల్ల పిషెట్టి, రాము జాదవ్ పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

తుంగతుర్తి 01 (ప్రభాతవార్త)

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో అధికారులు ప్రజలను భాగస్వామ్యం చేసి పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎండిఓ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయడం కోసం అన్ని శాఖల అధికారులు సమాయత్తం కావాలని అన్నారు. రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు ముగిసి పదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. జూన్ 2వ తేది నుండి 22వ తేది వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో పాల్గొనాలని అన్నారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. దీంతో



రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రం సాధించిన విజయాలు ప్రగతి అభివృద్ధి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీమ్‌సింగ్‌నాయక్, తహసీల్దార్ రాంప్రసాద్, మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం

తుంగతుర్తి 01 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని దేవునిగుట్ట తండాలో గురువారం ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్తులు వేకువజామునే స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు చేశారు. వేద పండితుల మంత్రోత్సవాల నడుమ విగ్రహ ప్రతిష్టాపన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. మూడు రోజుల పాటు జరిగిన మొదటి స్థాపన ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు విరోజ, ఉత్సవ కమిటీ సభ్యులు భాస్కర్, అర్చకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని గురువారం ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు వారికి ఆలయ ప్రసాదాన్ని అందించారు.

# ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి శంకుస్థాపన

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



యాదగిరిగుట్ట పట్టణంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు జిల్లా ఫారెస్ట్ అధికారి పద్మజ, అధికారులు, పట్టణ అధ్యక్షులు శ్రీధర్, మండల అధ్యక్షులు కరే వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఆర్ రైతులను విడుదల చేయాలి

భువనగిరి (ప్రభాతవార్త):



కలెక్టరేట్ వద్ద అరెస్ట్ చేసి జైల్‌లో పెట్టిన ట్రిబుల్ ఆర్ రైతులను వెంటనే విడుదల చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అతహర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి ప్లే కార్డులతో నిరసన తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ట్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాలను కోరితే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. రైతులకు వారి గోడు కూడా చెప్పుకునే హక్కు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి అల్యాన్మెంట్‌ను మర్చి రైతులకు క్షమాపణ చెప్పి వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు పద్మ, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, పట్టన మైనార్టీ సెల్ అధ్యక్షులు వాహేద్, యూత్ కార్యదర్శి రాకేష్, నాయకులు నేహాల్, నవీన్, లతీఫ్, వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రామభక్తిని చాటుకున్న కడియం రామచంద్రయ్య

-అతివిలువైన శ్రీసీతారామలక్ష్మణ విగ్రహాలు బహూకరణ

మోత్కూరు, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో రామాలయంకు రూ.1,50,000 విలువ గల శ్రీసీతారామలక్ష్మణ విగ్రహాలు ప్రధానం చేసి, పట్టు వస్త్రాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య సమర్పించారు. గురువారం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పనకబండ గ్రామసర్పంచ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాధారపు మల్లేశం, సుదగాని పాండు, నల్లబోవుల వెంకన్న, బత్తిని హరికృష్ణ, గ్రామశాఖ జయరాములు, వల్లమాల మహేందర్, రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జునరెడ్డి, మోత్కూరు మున్సిపల్ అధ్యక్షులు భయ్యాని రాజు,రూరల్ ఇంచార్జ్ గౌరు శ్రీనివాస్, తుంగతుర్తి అసెంబ్లీ ఐటీ, సోషల్ మీడియా కో.కన్వీనర్ గుంటి సతీష్‌కుమార్, గుదే మధుసూదన్‌యాదవ్, ఎడ్ల రాము, మామిడాల యాకేష్, తిరుమలగిరి రూరల్ మండల



అధ్యక్షుడు బంగ్రరాజు, బొల్లు మల్లయ్య, నరేష్, హనుమాన్ భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండలకేంద్రంలో నేడు నిర్వహించే బీఆర్ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ యాసా ఇంద్రారెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి మాట్లాడుతూ .. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకు వెళ్లాలని వారు కోరారు. మండల కేంద్రంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలి రావాలని రాష్ట్ర అవతరణ వేడుకలలో భాగంగా వేడుకలలో బాగా పంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నామని యువకులు, విద్యార్థి విభాగం అంతా తరలిరావాలని వారు కోరారు. వారి వెంట బీఆర్ఎస్ సెక్రటరి జనరల్ పంజాల వెంకటేశంగౌడ్, సీనియర్ నాయకులు కోరె భిక్షపతి, ఎంపీటీసీ యాస కవిత




ఇంద్రారెడ్డి, పి.సత్యనారాయణ, వివిధ గ్రామాల విద్యార్థి నాయకులు ప్రవీణ్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

# దశాబ్ది వేడుకలపై సమావేశం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండల కేంద్రంలో నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీడీవో బీ.యాదగిరి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.జయమ్మ, డిప్యూటీ తహసిల్దార్ జయలక్ష్మి, వ్యవసాయ అధికారి ఎం.శిల్ప, ఎంపీవో పద్మావతి, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే గాదరి హ్యాట్రిక్ సాధించడం ఖాయం

తుంగతుర్తి 01 ప్రభాతవార్త

నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడి పోయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హయాంలోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలు మారాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి ఉద్యమ నాయకుడిగా పోరాడిన నాయకుడు మన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అని అన్నారు. శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజల మధ్య కలియ తిరుగుతూ నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న నాయకుడిని మూడోసారి ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఆయన గెలిచే నాటికి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి ఆరాచాకాలతో, హత్యలతో, నిత్యం కొట్లాటలతో అట్టుడికి పోతున్న నియోజకవర్గ పరిస్థితి దారుణంగా ఉండేదని అన్నారు. నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన కృషి వల్ల శాంతియుత పరిస్థితి నెలకొందన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తనదైన శైలిలో ఆలోచించి పరిష్కరించగలిగిన గొప్ప నాయకుడని అన్నారు. గ్రామాలలో నూతనంగా నిర్మితమవుతున్న దేవాలయాలకు తన వంతు విరాళాలు ఇస్తూ ప్రజల మనసులో ఉన్నాడని అన్నారు.



నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడమే కాకుండా కొత్తగా మూడు మండలాల ఏర్పాటు, రెండు మున్సిపాల్టీలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నియోజకవర్గంలో ఎస్సారెస్పీ కాలువలను లక్షలాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం జలాలతో రైతులకు రెండు పంటలకు సరిపడా నీరు ఇస్తున్న ఘనత ఆయనకే ఉందన్నారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేయడమే కాకుండా త్వరలో 44 కోట్లతో భూమి పూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలకు దిగుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని గమనించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## గీత కార్మికుడికి ఆర్థికసాయం అందజేత

నూతనకల్ 01 ప్రభాతవార్త



మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన గొడిశాల యాదగిరి తండ్రి గొడిశాల రాజమల్లు వృత్తిరీత్యా గీతా కార్మికుడు. దినసరి చర్యలో భాగంగా తాటిచెట్టు మీద నుండి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలపాలై జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని మండల కేంద్రానికి చెందిన ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి గురువారం పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు.

## రాష్ట్రా అవతరణ వేడుకల్లో అందరూ పాల్గొనాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులకు సూచించినట్లు మండల ఎంపీడీఓ చంద్రమౌళి తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకొని పదియేండ్లు గడిచిన బంగారు తెలంగాణ అభివృద్ధిలో దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలు కొనియాడారు.

## శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి జినుకల శ్యాంసుందర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులతో శతాబ్ది ఉత్సావాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో సూచించిన విధంగా 21 రోజులు తెలంగాణ శతాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఏరోజు కార్యక్రామలు ఆరోజు సజావుగా సాగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



తుంగతుర్తి 01 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన బొంకూరి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు ఒక క్వింటా బియ్యాన్ని గురువారం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, గునిగంటి సంతోష్, ఎల్లబోయిన భిక్షం, నారబోయిన అనిల్, గోపగాని వెంకన్న, వీరబోయిన రాములు, తడకమల్ల రవికుమార్, పరమేష్, మల్లేష్, మల్లికార్జున్, ఆకారపు భాస్కర్, సాయికిరణ్, సాయి, మద్దేల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

తిరుమలగిరి 01 ప్రభాతవార్త




నేటి నుండి 22వ తేది వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు కావస్తున్నందున ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు నిర్ధేశించిన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దూపటి అంజలి, పిఏసిఎస్ ఛైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, ఎంపిడిఓ ఉమేష్, తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిఓ మారయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లుపాల్గొన్నారు.

## దవాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

నాగారం 01 ప్రభాతవార్త



ఈ నెల 2వ తేది నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే దశాబ్ధి ఉత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. గురువారం నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపిడిఓ గాలి శోభరాణి, ఎస్ఐ ముత్తయ్య, ఎంపిఓ దారా శ్రీనివాస్, ఏఓ గణేష్, ఏపి రవి, వెటర్నరీ డాక్టర్ రవి, ఏఈ చందన, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

జాజిరెడ్డిగూడెం 01 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపిపి మన్నే రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. నేటి నుండి 22వ తేది వరకు నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఉమేష్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఏఓ శశిధర్‌రెడ్డి, ఎంఈఓ బాలునాయక్, ఏపిఎం, ఏపిఓ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

నిడమనూరు, జూన్ 1 (ప్రభాతవార్త)

తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మాజీ సీఎల్పీ నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన సుమారు 20 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు, ఇంటికొక ఉద్యోగం తదితర హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. కనీసం ఉద్యోగాలను భర్తీ కోసం నిర్వహించే పరీక్షలను సైతం నిర్వహించలేని దుస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందు కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా నిరంతరం శ్రమించాలన్నారు. చేకూరి వంశీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యడవెల్లి రంగశాయి, మండల పార్టీ అధ్యక్షుడు అంకతి



సత్యం, మేరెడ్డి పుష్పలత, జడ్పీటీసీ రామేశ్వరి మట్టారెడ్డి, యడవెల్లి వల్లభ్‌రెడ్డి, కొండా శ్రీనివాస్‌రెడ్డి, శివమారయ్య, దయాకర్‌రెడ్డి, విశ్వనాధుల రమేష్, నర్సింగ్ విజయ్, గుండెబోయిన భరతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణీ

నిడమనూరు, జూన్ 1 (ప్రభాతవార్త)



భుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిడమనూరు పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ముందు ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉస్నం చిన్న వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే, జూన్ నెలలో ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు భుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు ఉచిత మజ్జిగను తీసుకున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఉచిత మజ్జిగ, జావ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎస్ఎన్ రాజు, బొల్లం శ్రీను, మట్టయ్య, నాగరాజు, వెంకనాయక్, విజేందర్, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలు శతాబ్ద కాలం పాటు నిలిచిపోవాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు శతాబ్ద కాలం పాటు ప్రజల మదిలో నిలిచిపోయేలా జరుగుతాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన పురోగతి వర్తమానానికి మార్గదర్శకమయ్యేలా ఉత్సవాలు జరుగుతాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలన్నారు. రైతులకు ఉత్సవ శోభను కలిగిస్తుందన్నారు. సంక్రాంతిని మరిపించేలా రైతులు ఈ సంబరాల్లో పాల్గొనాలన్నారు.



కాళేశ్వరం జలాల తొలి ఫలం సూర్యాపేట జిల్లా అందుకుందన్నారు. రైతు వేదికలు ఆధునిక దేవాలయాలుగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అడిషనల్ హేమంత్ కేశవ్ పాటిల్, జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఎంపిపి, జడ్పీటీసీలు రవీందర్‌రెడ్డి, భిక్షం, మామిడి అనిత అంజయ్య, స్వర్ణలత, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ,1జూన్, (ప్రభాతవార్త):



ప్రతిరోజు వ్యాయామం చేసూనత ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో దేవరకొండ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసి ఓపెన్ జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకుని , ఆరోగ్యవంతులుగా జీవించాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం 15 వార్డులో రూ.12.50 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతినిత్యం వ్యాయామం చేయాలని , దీంతో అనేక వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తుందన్నారు. దశలవారిగా మున్సిపాలిటీలలో అన్నివార్డులలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంతగా మున్సిపాలిటీలకు ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహత్ అలీ,కౌన్సిలర్లు పొన్నబోయిన సైదులు, మహ్మద్ రైస్, జయప్రకాష్ నారాయణ, బిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,ఏఈ రాజు ,చిత్రం ప్రదీప్, అశోక్, ఇలియాస్, ఇలియాస్ పటేల్,జానీ బాబా, బురాన్,మౌలానా, ఎన్ఎన్ చారి, అజామ్, యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

# ,దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

చింతపల్లి,1జూన్, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని స్థానిక ఎంపిడివో రాజు అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడివో అధ్యక్షతన మండల స్థాయి అధికారులు , ప్రజా ప్రతినిధుల సన్నాహక సమాశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 2నుండి 22వరకు నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని సూచించారు.అదేవిదంగా శనివారం మండలంలో రైతు వేదికలు కేంద్రంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణ, రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలను,ఉచిత కరెంటు, రైతుభీమా, రైతుబంధు, తదితర పథకాల విశిష్టతను తెలియజేసే కార్యక్రమాలు ఉంటాయని,అనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతలందరితో కలిసి సామూహిక భోజనాలు చేస్తారని తెలిపారు. జూన్ 22వరకు నిర్వహించే కార్యక్రమాలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఆర్వో విశాలాక్షి, ఎంపివో వెంకన్న, ఏవో



రామలింగేశ్వర్‌రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వృథాగా కృష్ణా జలాలు

కొండమల్లేపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త)



నాగార్జునసాగర్ ప్రధాన రహదారిలో చిన్నఅడిశర్లపల్లి సమీపంలోగల కృష్ణాజలాలు సరఫరా చేసే ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విలువైన కృష్ణా జలాలు వృథాగా పోవడంతో అటునుంచి వెళ్తున్న ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. వేసవిలో నీటికోసం ప్రజలు ఇబ్బందులు పడుతుండగా విలువైన కృష్ణా జలాలను వృథాచేయడం సరికాదన్నారు. ఈవిషయమై మిషన్ భగీరథ ఏఈ అజీత్ మాట్లాడుతూ దేవరకొండకు కృష్ణాజలాలు సరఫరా చేయడానికి వినియోగించే విద్యుత్ నియంత్రిక చెడిపోవడం వల్ల దేవరకొండకు నీటి సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. దీంతో అక్కడికి సరఫరా చేసే నీరు వృథాగా పోతుందని తెలిపారు. నీటి వృథాను అరికట్టేందుకు గాను చుట్టుపక్కల గ్రామాలకు నీటి సరఫరా రోజుకన్నా ఎక్కువ మోతాదులో సరఫరా చేస్తున్నామని ఐనప్పటికీ కొంత మేర వృథా అవుతుందని తెలిపారు. నియంత్రికకు మరమ్మత్తులు చేసి యదావిధిగా దేవరకొండకు నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.

# బట్టి విక్రమార్కను కలిసిన కాంగ్రెస్ నేతలు

దేవరకొండ,1జూన్, (ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, జగన్ లాలు నాయక్‌లు గురువారం సీఎల్పీ నేత బట్టి విక్రమార్కను నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల గ్రామ సమీపంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర అచ్చంపేట నియోజకవర్గంలో కొనసాగుతున్నది.ఈ సందర్భంగా బిల్యానాయక్ మాట్లాడుతూ బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర అతి త్వరలోనే దేవరకొండ నియోజకరవర్గంలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కిరణ్ నాయక్, లింగం గౌడ్,జైపాల్ నాయక్, రాజు నాయక్, అఖిల్ నాయక్, శ్రీను ఉన్నారు.



# అధికారమే పరమావధిగా చేసే జపాలు మానుకోవాలి

## కాంగ్రెస్, బిజెపిలపై మంత్రి జగదీష్‌రెడ్డి మండిపాటు

*ప్రభాతవార్త, సూర్యాపేట*

రాష్ట్రంలో అధికారమే పరమావధిగా పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ కొంగ జపం, బిజెపి దొంగ జపం చేస్తున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతక ండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్, బిజెపిలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వారు చేసే జపాలను మానుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపి నాయకులు వ్యవహరించే ధోరణిని ఆయన దుయ్యబట్టారు. అధికారం కోసం జరిగే పరుగు పందెంలో బిఆర్ఎస్‌తో పోటీ పడేందుకు దశాబ్ది ఉత్సవాలను బిజెపి, కాంగ్రెస్ రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపిన బిజెపికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ఏడు దశాబ్దాలుగా తెలంగాణను అంధకారంలోకి నెట్టిన కాంగ్రెస్ దశాబ్ది ఉత్సవాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.



తెలంగాణ విషయంలో రాజీనామా అంటే తోక ముడిచిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నేడు తెలంగాణ ఉత్సవాల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తొమ్మిదేళ్లలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. బిఆర్ఎస్ శ్రేణులంతా ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# 8 నుండి 10 వరకు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

*సూర్యాపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు మృగశిర కార్తెను పురస్కరించుకుని చేపలు, రొయ్యల ఆహార పండుగ నిర్వహించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి టి. రూపేందర్‌సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్‌లో సందర్శకులకు రుచికరమైన చేపల వంటకాలు, రొయ్యల బిర్యానీలు, చేపల వేపుడు, చేప పకోడాలు, పచ్చళ్లు, వడలు అదే విధంగా ఇతర వంటకాల ప్రదర్శన, విక్రయం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. చేపలు, రొయ్యల వంటకాల్లో అనుభవం ఉన్న వారు స్టాల్ ఏర్పాటు చేయాలనుకుంటే మత్స్యశాఖ కార్యాలయం నందు సంప్రదించాలని, ఇతర వివరాలకు 95028 23878 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.



# వైభవంగా ద్వజరోహనం విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

*పెన్‌పహాడ్, జూన్ 1, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో గత మూఢ రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి దుర్గా మహేశ్వర నూతన ఆలయ ద్వజస్తంబం, విగ్రహాల పత్రిష్ట మహోత్సవాల సందర్భంగా గురువారం మూడవ రోజు ద్వజారోహానం, విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో భక్తులు బంధువుమిత్రుల రాకతో ఆలయం పోటేత్తింది. శ్రీరామ స్మరణతో వందలాది భక్తుల మద్య శ్రీమాన్ బొర్రా వాసుదేవ చార్యులు, బ్రహ్మశ్రీ సత్యనారాయణ శర్మ, బ్రహ్మశ్రీ చంద్రయ్య శర్మ, ఇరువంటి రామయ్యశర్మ, హరిప్రసాద్‌శర్మ, నరేందర్‌శర్మ, బృందం చేత వేద మంత్రాల నడుమ విగ్రహాల ప్రతిష్ట రావించారు. అనంతరం శాస్త్రోక్తంగా విగ్రహాలకు పట్టు వస్త్రాలు అలంకరింపజేశారు. దీంతో విచ్చేసిన భక్తులు పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవాలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎంఎల్సీ, మాజీ స్పీకర్ మధుసుదన్‌రావు వేరువేరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. పూజలకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు



ఆలయ ధర్మకర్త, సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పరెడ్డి సీతారాంరెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, మండల కోప్షన్ సభ్యులు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిపిఐయు రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలి

*సూర్యాపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త*



జూన్ 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరిగే ఎంసిపిఐయు రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్‌లు పిలుపునిచ్చారు. ఈ నెల 4న నర్సంపేటలో భారీ ప్రదర్శన నిర్వహించి పాత రామ్‌రాజ్ టాకీస్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దీనికి ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కా మ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్, ఎమ్మెల్యే కెకె రమా పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 4న జరగనున్న బహిరంగ సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాల మూలంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కనీస అవసరాలు తీర్చుకోలేని పేదల సంఖ్య దారుణంగా పెరిగిందని, ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే కొత్త కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుని అధికారాన్ని కాపాడుకోవాలని మతోన్మాద బిజెపి, నియంతృత్వ బిఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి రాములు, మణెమ్మ, లక్ష్మమ్మ, వెంకటమ్మ, శబరి, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేసిన పత్తి వెంకటేష్

*ఆలేరు, జూన్ 1, ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పురస్కరించుకొని గురువారం మొదటగా ఆలేరు వర్సెస్ చొల్లేరు జట్లు తలపగా చొల్లేరు విజయం సాధించడంతో చొల్లేరు గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ టోర్నమెంట్ ఎంపికవడంతో బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు వస్పరి శివకుమార్ అవార్డును అందజేశారు. రెండవ మ్యాచ్‌లో యాదగిరిగుట్ట విజయం సాధించడంతో యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన చింటూకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ పూల శ్రవణ్, మహేంద్ర యువసేన అద్యక్షులు జూకంటి వెంకటేష్, దయ్యాల సంపత్, జింకల భరత్, ఎండి మహముద్, ఎండి ఫయాజ్, పల్లె మహేస్, చింటూ టోర్నమెంట్ నిర్వహిస్తు

# అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా సద్దుల చెరువు: మంత్రి జగదీష్‌రెడ్డి

*సూర్యాపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ సద్దుల చెరువును అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ప్రకటించారు. గురువారం రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ ఎండి మనోహర్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డిలతో కలిసి సద్దుల చెరువును సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మినీ ట్యాంకు బండ్‌లో పర్యాటకుల విహారం కోసం త్వరలో బోట్ షికారును ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే టూరిజం బోట్‌లు మినీ ట్యాంకు బండ్‌కు చేరుకున్నాయన్నారు. అంతే కాకుండా ట్యాంకు బండ్ మధ్యలో పుట్టిన రోజు, పెళ్లి రోజు వంటి శుభకార్యాల ఏర్పాటు కోసం మినీ కృయిజ్‌షిప్ ఫైబర్ జెట్‌లను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. దానికి తోడు ప్రత్యేకించి వాకర్స్ కోసం మెడిటేషన్ కేంద్రంతో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. చిన్నారుల కోసం సృజనాత్మకతకు అద్దం పట్టే రీతిలో క్రీడా కేంద్రాలు, అంతర్జాతీయ స్థాయికనుగుణంగా నిర్మాణాలతో పాటు విజయవాడ - హైద్రాబాద్ జాతీయ రహదారిపై ముఖద్వార నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు.

# ధరఖాస్తుల ఆహ్వానం

*సూర్యాపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త*

మైనార్టీ గురుకులాల్లో ఓటౌసోర్సింగ్ పద్దతిన జూనియర్ లెక్చరర్లు, ఉపాధ్యాయులుగా పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టి.విజయేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనార్టీ గురుకులాల్లో పనిచేయుటకు అన్ని సబ్జెక్టుల టిజిటి, పిజిటి, జెఎల్, స్టాఫ్ నర్సు కొరకు అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల విషయ పరిజా ్ఞనం, భోదనా నైపుణ్యం, అనుభవం, ఆంగ్ల భాషా పరిజ్ఞానం, డెమో ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేసి అవుట్ సోర్సింగ్ విధానంలో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసకి ్త గల అభ్యర్థులు అన్ని ధృవపత్రాలతో కూడిన ధరఖాస్తులను ఏదైనా మైనార్టీ కళాశాలలో అందజేయాలన్నారు. ఈ నెల 4వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ధరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

## ఎద్దుల బండిని ఢీకొట్టిన బొలెరో వాహనం.. వ్యక్తికి గాయాలు

నాగారం 01 ప్రభాతవార్త

ఎద్దుల బండిని బొలెరో వాహనం ఢీకొట్టడంతో వ్యక్తికి గాయాలైన సంఘటన గురువారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫణిగిరి గ్రామానికి చెందిన రావుల శంకరయ్య తన వ్యవసాయ పనుల నిమిత్తం ఎద్దుల బండిలో ఫణిగిరి గ్రామం నుంచి తన పొలం వద్దకు వెళ్తుండగా విజయవాడ నుంచి తిరుమలగిరికి వెళ్తున్న బొలెరో వాహనం సూర్యాపేట జనగామ రహదారిపై ఫణిగిరి సిఎస్ఐ చర్చి వద్ద అతి వేగంతో వెళ్తూ ఎద్దుల



బండిని వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో ఎద్దుల బండిని నడుపుతున్న శంకరయ్య పై నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుని కుమారుడు రావుల ఉదయ్ ఫిర్యాదు మేరకు గంజి నరేంద్రపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

## బొడ్రాయి పండుగకు విరాళాల అందజేత

అడ్డగూడూరు ప్రభాతవార్త:



కోటమర్తి గ్రామంలో బొడ్రాయి పునర్ ప్రతిష్టాపన కార్యక్రమానికి తుంగతుర్తి సభ్యుల డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ రూ.60వేల సహాయాన్ని అడ్డగూడూరు మండల జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్యతో పంపించారు. గురువారం బొడ్రాయి కమిటీ సభ్యులకు రూ.60వేల చెక్కును వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరు నరేష్ గౌడ్, బొడ్రాయి కమిటీ సభ్యులు పాశం విష్ణువర్ధన్, మండల లతీఫ్, చిప్పలపల్లి నరసయ్య, కుంట బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్ రెడ్డి బొడ్రాయి పండుగకు విరాళంగా రూపాయలను టీబ టిపిసిసి రాష్ట్ర నాయకులు నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా ఎంపీటీసీకి బొడ్రాయి కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామపండుగను ఎలాంటి రాజకీయ విద్వేషాలకు లోనవ్వకుండా శాంతియుతంగా, రాజకీయాలకతీతంగా జరుపుకోవాలని వారు సూచించినట్లు తెలిపారు.

## పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పెన్‌పహాడ్, జూన్ 1, ప్రభాతవార్త:



మన ఊరు మన బడి కార్యక్రమంలో బాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎస్ఎంసీ చైర్మన్ రణపంగ నర్సయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు మన ఊరు మన బడి ద్వారా పాఠశాల రూపురేఖలు మారి ప్రభుత్వం పాఠశాలలు మోడల్ స్కూల్ లాగ దర్శనమిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాములు, మాజీ ఎంపీపీ నల్లపు రామానుజమ్మ శ్రీనివాస్, రణపంగ దుర్గయ్య, మాజీ సర్పంచ్ రణపంగా గురువయ్య దుర్గయ్య, కొన్నె అరవిందు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్, అంగన్వాడి టీచర్లు, వసంత, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం

పెన్‌పహాడ్, జూన్ 1, ప్రభాతవార్త:



మండల పరిధిలోని 6వ వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని రానున్న వర్షా కాలంలో 40 కుటుంబాలు ముంపునకు గురికాకుండా కాపాడాలని మండలంలోని దూపహాడ్ గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి వార్డుకు చెందిన నివాసులు షేక్ మహబూబ్ అలీ, సలిగంటి రమేష్, నల్లపు రామకృష్ణ, గురువారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సమస్యపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## గురుకుల పాఠశాల పునః ప్రారంభంతో సంతరించుకున్న కళ

అడ్డగూడూరు ప్రభాతవార్త:



గురువారం రోజు అడ్డగూడూరు మండలం మంగమ్మగూడెంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల రీ ఓపెనింగ్ సందర్భంగా గేటు ముందు అరటి మామిడి తోరణాలతో అలంకరించి కల్లాపి చల్లి ముగ్గులు చేసి విచ్చయుచున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ రూప వైస్ ప్రిన్సిపాల్ నిర్మల బొకే ఇస్తూ ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో లెక్చరర్, ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు. నూతనంగా ప్రవేశ పరీక్ష రాసిన స్వాగతం పలుకుతూ అడ్మిషన్ల ప్రారంభంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. సకాలంలో విద్యార్థులు హాజరయ్యేటట్లు తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు.

## దిల్‌సుఖ్‌నగర్-మనిమద్దె నైట్‌హాల్ట్ బస్సును సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి /శాలిగౌరారం 01 ప్రభాతవార్త

మండల ప్రయాణీకుల సౌకర్యం కొరకు సూర్యాపేట డిపో బస్సును దిల్‌సుఖ్ నగర్ నుంచి మనిమద్దె వరకు నైట్ హాల్ట్ బస్సు గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు సూర్యాపేట డిఎం డి.సురేందర్ తెలిపారు. ఆయన బుధవారం రాత్రి మనిమద్దె గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడారు. ప్రైవేట్ వాహనాలు ఎక్కకుండా ఆర్టీసి బస్సుల్లో మాత్రమే ఎక్కాలన్నారు. దిల్‌సుఖ్‌నగర్-మనిమద్దె బస్సును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దిల్‌సుఖ్ నగర్‌లో సాయంత్రం 4.30 బయల్దేరి చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్‌కు 6.45కు చేరుకుంటుంది. నకిరేకల్‌లో 7.00 గంటలకు బయల్దేరి వల్లాల, అడ్లూరు, శాలిగౌరారం ఊర్లో మీదుగా గురజాల నుంచి మనిమద్దెకు రాత్రి 8.00 గంటలకు చేరుకుంటుంది. తిరిగి మనిమద్దెలో ఉదయం 5.00 గంటలకు బయల్దేరి గురజాల, శాలిగౌరారం ఊర్లో నుంచి అడ్లూర్, వల్లాల మీదుగా



నకిరేకల్‌కు 6.00 గంటలకు చేరుకుంటుంది. నకిరేకల్‌లో 6.05 నిమిషాలకు బయల్దేరి కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల, చౌటుప్పల్ మీదుగా దిల్‌సుఖ్ నగర్‌కు 8.30కు చేరుకుంటుందని అన్నారు. ఆయన వెంట డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ తదితరులు ఉన్నారు.

## అధిక లోడు వాహనాలతో రోడ్డు గుంతలమయం

చండూరు,1జూన్, ప్రభాతవార్త:



చండూరులో అధిక లోడ్‌తో టిప్పర్లు మట్టిని తరలిస్తుండతో రోడ్డుపై గుంతలు ఏర్పాడి ప్రమాదకరంగా మారింది.ప్రతి రోజు రాత్రి పగలు టిప్పర్లు అధిక లోడ్‌తో ప్రయాణిస్తుండటంతో రోడ్డు ధ్వంసం అయి ప్రమాదకర స్థాయిలో గుంటలు ఏర్పడ్డాయి.పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ,వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజలు ప్రశ్నించిన ప్రతిసారి గుంతలను తాత్కాలికంగా మట్టితో పూడుస్తున్నప్పటికీ కొద్దిరోజులకే తిరిగి గుంతలు ఏర్పడుతున్నాయి.అధికారులు స్పందించి రోడ్డును మట్టితో కాకుండా తారుతో మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆలేరు, జూన్ 1, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్‌పేటకు చెందిన ద్యపరాజేందర్ ఇటీవల మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకుని మంతపురి బహదూర్ పేట ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని గురువారం రోజున పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిట్కూరి సిద్దేశ్వర్, దొంతుల నరేష్, ఖమ్మంపల్లి స్వామి, ద్యాప ఎలందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు ఆంగోత్ లక్ష్మణ్ మృతి

జాజిరెడ్డిగూడెం 01 ప్రభాతవార్త



సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఆంగోత్ లక్ష్మణ్ వడదెబ్బతో మృతి చెందాడు. గురువారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి లక్ష్మణ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, మండల కార్యదర్శులు వజ్జె శ్రీనివాస్, కడియం కుమార్, కొత్తగట్టు మల్లయ్య, నాయకులు ఐలయ్య, సిగ వెంకన్న, అబ్బులు, సైదులు, వినయ్, రాజ్‌కుమార్, వెంకన్న, ఆదమ్మ ఉన్నారు.

# సహకార సంఘాల ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**-రాష్ట్ర పండుగలో రైతులను భాగస్వాములను చేయాలి**
**డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి**



**భువనగిరి ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సహకార సంఘాల చైర్మన్‌లకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నో త్యాగాల బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పదేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఘన నీయమైన అభివృద్ధిని సాధించి దేశంలోనే మోడల్ రాష్ట్రంగా ఏర్పడిందని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 108 సహకార సంఘాల చైర్మన్‌లు డైరెక్టర్లు సిబ్బంది వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకొని ఈనెల 3వ తేదీన రైతు వేదికల వద్ద వందలాది మందితో ఉత్సవాలను జరుపుకోవాలని, ప్రజలను రైతులను ఎక్కువ సంఖ్యలో భాగస్వామ్యులను చేయాలని చైర్మన్ కోరారు. పదేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను, చేసిన అభివృద్ధిని ముఖ్యంగా సహకార సంఘాల ద్వారా రైతులకు ఇతర రంగాల వారికి రుణాల పేరుతో అందించిన సేవలను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు.

## క్రాప్ లోను రూ. 50 కోట్ల వరకు

ఈ సంవత్సరం అన్ని సొసైటీలలో గతంలో తీసుకున్న రైతులకు కాకుండా కొత్తవారికి క్రాప్ రుణాలను రూ.50 కోట్ల వరకు ఇవ్వనున్నట్లు డిసిసిబి చైర్మన్ తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 108 సొసైటీల ద్వారా 520 కోట్లు రైతులకు రుణాలు అందించామని, వాటిని రికవరీ చేసుకుంటూ తిరిగి రుణాలు అందిస్తున్నామ న్నారు. సహకార సంఘాల ద్వారా ఇప్పటివరకు రెండు లక్షల 94 వేల దాని అనుకొని ధాన్యానికి మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి నిధులు కూడా విడుదల య్యాయని, త్వరలోనే రైతులకు అందజేయనున్నట్లు చైర్మన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలలో ఏళ్ల తరబడిగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న 6వేల మంది సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా జీవో విడుదల చేసి వారి పాలిట ముఖ్యమంత్రి కేసీఆర్ దేవుడయ్యాడని అన్నారు. ఈ నిర్ణయంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 407 మంది సిబ్బంది పర్మినెంట్ ఉద్యోగులయ్యారని, ఈ విధంగా పదేళ్లలో వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ప్రజా నాయకుడు కేసీఆర్ అని అన్నారు.

## నూతనంగా జిల్లాకు ఆరు బ్యాంకులు మంజూరు

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 13 బ్యాంకులు మంజూరు చేయాలని రిజర్వ్ బ్యాంకును కోరగా ఆరు బ్యాంకుల ఏర్పాటుకు పర్మిషన్ ఇచ్చిందని, త్వరలోనే ఆ బ్యాంకులను రాజాపేట, మేళ్లచెరువు, భూదాన్‌పోచంపల్లి, చిట్యాల, చండూరు, నల్గొండ టౌన్ దేవరకొండ రోడ్డులో ఏర్పాటు చేయనున్నట్లు చైర్మన్ వివరించారు. కొత్తగా మంజూరైన ఆర్ బ్యాంకులతో మొత్తం 36 బ్యాంకులు ఉమ్మడి జిల్లాలో ఉండనున్నట్లుగా తెలిపారు. నిరర్థకమైన బాకీలను రూ.40 కోట్ల వరకు ఈ సంవత్సరం వసూలు చేసి రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా రెండవ స్థానంలో ఉన్నదన్నారు. విలేకరుల సమావేశంఓల సిఓ మదన్మోహన్, జూలూరు సహకార సంఘ చైర్మన్ అందెల లింగం యాదవ్, భువనగిరి సొసైటీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి, బిబి నగర్ సొసైటీ చైర్మన్ రామ్‌రెడ్డి, తుర్కపల్లి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



**-ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి**

**భువనగిరి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఆయా శాఖల అధికారులను ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆదేశించారు. ఉత్సవాల నిర్వహన సందర్భంగా లేరు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో గురువారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ శాఖల ద్వారా ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ఈ ఉత్సవాలలో ప్రజలందరూ విస్తృతంగా పాల్గొనే విధంగా చూడాలని ప్రజాప్రతినిధులను కోరారు. రైతు దినోత్సవం రోజు చెరువుల పండుగరోజు ప్రజలు ఎక్కువ సంఖ్యలో భాగస్వామ్యం ఉండేవిధంగా చూడాలని, అన్ని శాఖల ద్వారా తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ కృష్ణారెడ్డి, డిఆర్‌డిఏ నాగిరెడ్డి, ఆర్డీఓ గోపాల్‌రెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రేణుకా ఎల్లమ్మ -జమదగ్ని కళ్యాణ మహోత్సవం

**వైభవోపేతంగా అమ్మవారికి బోనాలు సమర్పణ**

**ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ళశేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు**



**వలిగొండ, ప్రభాతవార్త :** గత 5 రోజుల నుండి వలిగొండ పట్టణంలో జరుగుతున్న శీతల పరమేశ్వరి (బొడ్రాయి) పునఃప్రతిష్ట రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవ ఉత్సవాలలో భాగంగా గురువారం చివరి రోజు స్థానిక వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఒగ్గు పూజారుల మంత్రోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి దంపుతులు, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దంపతులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు ఎల్లమ్మదేవీ కళ్యాణంలో పాల్గొని కాళ్ళు కడిగి కన్యాదానం చేశారు. అమ్మవారి కళ్యాణాన్ని స్థానిక సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మరాజు, జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డిలు కళ్యాణంలో పాల్గొని కళ్యాధానం చేశారు. భక్తులకు కళ్యాణ అనంతరం స్థానికులు రావుల బ్రద్స్ సౌజన్యంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొళ్ళ రామచందర్, పాలక మండలి సభ్యులు గ్రామకులపెద్దలు, పురప్రముఖులు, స్థానిక ఎంపీటీసీ పలుసం రమేష్, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామప్రజలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా అమ్మవారికి బోనాలు సమర్పణ

అదేవిధంగా గురువారం సాయంత్రం శీతల పరమేశ్వరి (బొడ్రాయి)కి రేణుకా ఎల్లమ్మకు మహిళలు, ఆడపడుచులు సాంప్రదాయ దస్తులు ధరించి డోలు విధ్వాంసాలు, డప్పు చప్పుళ్ళతో ప్రతి ఇంటి నుండి బోనాలు (మట్టి కుండలలో నైవేద్యం వండి అలంకరించి) తీసుకుని మొదట శీతల పరమేశ్వరి (బొడ్రాయి)కి తరువాత రేణుక ఎల్లమ్మకు సమర్పించారు. బోనాల ఘట్టం అనంతరం పలహార రత్నాన్ని ఊరేగింపు నిర్వహించడం జరిగింది. గత 5 రోజుల నుండి జరిగిన ఉత్సవాలలో ఎలాంటి అపశ్రుతులు, అల్లర్లు జరగకుండా స్థానిక ఎస్సై పెండాల్య ప్రభాకర్, తమ సిబ్బందితో గట్టి బందోబస్తు గస్తి పెట్రోలింగ్ నిర్వహించి ప్రశాంతంగా జరిగేటట్లు చేశారు. కార్యక్రమాల అనంతరం కార్యనిర్వహకులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురగాని హరిశంకర్‌గౌడ్, ఎలిమినేటి జంగారెడ్డి, సీ.ఎన్.రెడ్డి, ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
నల్గొండ టౌన్, రూరల్, మునుగోడు,
చందంపేట టౌన్, రూరల్, అడివిదేవురపల్లి
సూర్యపేట జిల్లా :
సూర్యాపేట టౌన్, రూరల్, క్రైమ్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364